www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 291 ISSUE : 291 | బుధవారం, 18 మార్చి, 2026 WEDNESDAY, MARCH 18, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## గిట్టుబాటులేక.. ఫ్రీగా టమాట



2 లో..



# కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి

## 400 మంది మృత్యువాత

### మరో 250 మందికి పైగా గాయాలు

- డ్రగ్స్ రిహాబిటేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై అర్ధరాత్రి దాడి
- అఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ వెల్లడి
- ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేయలేదని పాక్ వివరణ

2 లో..





## కారెక్కనున్న జీవన్‌రెడ్డి?

- 25వ తేదీనే పార్టీ మారేందుకు రంగం సిద్ధం!
- ఎమ్మెల్యే సంజయ్ వల్లే వర్గపోరు మొదలైందని బహిరంగ ప్రకటన
- ఇక పార్టీ మారుడే తరువాయి అని ప్రచారం!

కరీంనగర్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి.. ఇక పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 4 దశాబ్దాలుగా హస్తం పార్టీలో ఉన్న జీవన్ రెడ్డి.. ఇక చేతికి గుడ్‌బై చెప్పి.. కారు ఎక్కనున్నట్లు సమాచారం. ఈనెల 25న గులాబీ కండువా కప్పుకునేందుకు జీవన్ రెడ్డి రెడీ అయినట్లు సంబంధిత వర్గాల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు జీవన్‌రెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ ఫ్లెక్సీలు చించేయడం ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తోంది. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ మంత్రి.. గత కొన్నిరోజులుగా జరుగుతున్న పరిణామాలతో తీవ్ర మనోవేదనకు గురైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అవమానాలు ఎదురవుతున్నాయని.. ఆయన బహిరంగంగా మీడియా ముందే వెల్లడించడం గమనార్హం. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.. గతంలో బీఆర్ఎస్ తరపున గెలిచి..

మిగతా 2లో..



- ముఖ్యమంత్రి ఎన్నికల ముందు దానకర్ణుడు.. ఇప్పుడు కుంభకర్ణుడని ఎద్దేవా
- 'నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్య
- ఉగాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో మాత్రం వెలుగుల్లేవు..
- ముఖ్యమంత్రి తొలి సంతకానికే జీరో వ్యాల్యూ..
- ఆరు గ్యారంటీల దరఖాస్తులు ఏమయ్యాయని నిలదీత
- అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ధ్వజం

## 'ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు..'

### ఇదే ప్రస్తుత రేవంత్‌రెడ్డి సర్కార్ పాలన.. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

ఉగాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.

### అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేశారు

పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్

మిగతా 2లో..



### అసెంబ్లీ వేదికగా రాజీనామా సవాళ్లు

- మహిళా సంఘాలకు రూ.57వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పచ్చి అబద్ధమని కెటిఆర్ విసుర్లు
- లెక్కలతో సహా నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న కేటీఆర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

తెలంగాణ అసెంబ్లీ వేదికగా రాజీనామా సవాళ్ల పర్వానికి తెరలేచింది. మహిళా సంఘాల రుణాల లెక్కలపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నెలకొంది. మహిళలకు రూ.57వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెబుతుంటే.. అది పచ్చి అబద్ధమంటూ విరుచుకుపడ్డారు కేటీఆర్. ఆ లెక్క నిరూపిస్తే ఇప్పుడే తన పదవికి రాజీనామా చేస్తా నన్న సవాల్‌తో సభ ఒక్కసారిగా హీటెక్కింది.

మిగతా 2లో..



### జగ్గారెడ్డిని పీసీసీ చీఫ్ చేస్తే 100 సీట్లు పక్కా

- అసెంబ్లీ లాబీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- జగ్గారెడ్డి మరో పీజేఆర్.. అంటూ ప్రశంసలు

2 లో..





## మా పోరాట ఫలితంగానే ప్రభుత్వం దిగొచ్చింది

- ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో 750 మంది పేదల ఇళ్లు కూల్చేసిన సర్కార్
- తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ సంయుక్త పోరాటాలు
- ఫలితంగా 411 మందికి పట్టాలిచ్చేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- మిగిలిన అర్హులందరికీ న్యాయం జరగాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో 750 మంది పేదల ఇండ్లను కూలగొట్టిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డా.విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని జాగృతి అధినేత కవిత అన్నారు. ఇండ్లు కూల్చేసిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని ప్రకటించింది.. ప్రజా పోరా టాలు తప్పక విజయం సాధిస్తాయనే విషయం నిరూపితమైంది. 750 మంది ఇండ్లు కూల్చివేసి కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వ డంతో మిగతా బాధితుల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తమకు అన్యాయం జరిగిం దనే భావన వారిలో నెలకొన్నదని అన్నారు. పట్టాల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ప్రతి బాధితుడికి న్యాయం జరగాలనే లక్ష్యంగా వెలుగుమట్ల బాధితుల కోసం నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశాము. రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలోని నిజ నిర్ధారణ కమిటీలో ఆర్మీ మాజీ అధికారి, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, సా మాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు భాగస్వాములు కావడం సంతోషంగా ఉంది. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ కమిటీ ప్రభుత్వం వెంటబడుతుంది. నిజ నిర్ధారణ కమిటీకి ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు సంపూర్ణంగా సహకరించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.



## అసెంబ్లీలో బీజేపీ నిరసన

- రైతులకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

రైతన్నల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని చేపట్టిన బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మరియు బిజెపి నాయకులు డిమాండ్ చేసారుడ. ఈమేరకు తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో నిరసనకు దిగారు. రైతులకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలి. ఆగిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్రంలో పీఎం ఫసల్ బీమా యోజన అమలు చేసి తీరాలని అన్నారు.. అన్నదాతల కన్నీరు తుడిచేదాకా, వారికి దక్కాల్సిన హక్కులు సాధించేదాకా ఈ పోరాటం ఆగదని అన్నారు.



### కొడిమ్యాలలో పెద్ద పులి సంచారం

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఆవును చంపి తింటున్న సీసీ పుటేజీ వైరల్

2 లో..

## 'వందేమాతరం' ఉల్లంఘనపై చర్యలేవి?



- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పీకర్‌కు ప్రశ్న
- కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్: బండి సంజయ్

2 లో..

సంపుటి: 1 సంచిక: 291 వార్త వేదిక సూర్య || బుధవారం, 18 మార్చి, 2026 ||

# ‘ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు’

(మొదటి పేజీ తరువాయి)



ంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం చేసిన ఫైల్ ఏమైందని అసెంబ్లీ సాక్షిగా కేటీఆర్ నిలదీశారు. కీలకమైన ఆ ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల విలువ జీరో చేసింది ఎవరని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు జీరో వాల్యూ ఉందని అన్నారు. వంద రోజుల్లోనే గ్యారెంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. తొలి కేబినెట్‌లోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత అన్న మాట ఏమైందని అడిగారు. సీఎం తొలి సంతకం చేసిన ఫైల్‌కు జీరో వాల్యూ ఉందని విమర్శించారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని వ్యాఖ్యానించారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు.కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్ధాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు.

### అసెంబ్లీ వేదికగా రాజీనామా సవాళ్లు

తెలంగాణ అసెంబ్లీలో మహిళా సంఘాల వడ్డీలేని రుణాల అంశం చిచ్చు రేపింది. ప్రభుత్వ గణాంకాలపై విపక్ష నేత కేటీఆర్ నేరుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సవాల్ విసిరారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామని ప్రభుత్వం చెబుతున్న లెక్క పచ్చి అబద్ధమని, అది నిరూపిస్తే తాను ఇప్పుడే తన పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ ప్రకటించడంతో సభ ఒక్కసారిగా వేడెక్కింది. సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలకు అందించామని తెలిపారు.ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కేవలం కొద్ది నెలల పాలనలో రూ.57 వేల కోట్లు వడ్డీలేని రుణాలు ఇవ్వడం సాధ్యమా? అంకెల గారడీతో ప్రజలను, మహిళలను ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. భట్టి విక్రమార్క చెప్పినట్లు రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు ఆధారాలతో నిరూపిస్తే.. నేను ఈ క్షణమే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోతాను. మరి నిరూపించలేకపోతే ప్రభుత్వం క్షమాపణ చెబుతుందా? అని సవాల్ విసిరారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రుణాలను, ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా ఇస్తున్నట్లు చెప్పుకుంటోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు.కేటీఆర్ సవాల్‌పై ప్రభుత్వం కూడా ధీటుగానే స్పందించింది. తాము చెప్పిన గణాంకాలు వాస్తవాలని, మహిళా సంఘాల అకౌంట్లలోకి వెళ్లిన నిధుల వివరాలు తమ వద్ద ఉన్నాయని ట్రెజరీ బెంచీలు ప్రతిస్పందించాయి. ఈ క్రమంలో ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

---

# ‘పైలట్ రోహిత్‌రెడ్డిపై కేసీఆర్ తీవ్ర ఆగ్రహం

- వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశం
- గడువులోపు వివరణ సమర్పించకపోతే.. పార్టీ నియమావళి ప్రకారం వేటు తప్పదని హెచ్చరిక

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

;పైలట్ రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. షోకాజు నోటీసుకు గడువులోపు వివరణ సమర్పించకపోతే.. పార్టీ నియమావళి ప్రకారం వేటు వేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ క్రమశిక్షణా వ్యవహారాల బాధ్యులు సోమ భరత్ కుమార్ షోకాజ్ నోటీసు జారీ చేశారు.హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన ఒక సమావేశం లో హాజరైన సమయంలో, అక్కడ మాదక ద్రవ్యాలు వినిగియోంచారని వివిధ మీడియా నివేదికలు, ఇతర విశ్వసనీయ సమాచారం ద్వారా పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టికి వచ్చిందని షోకాజ్ నోటీసుల్లో తెలిపారు. ఈ వార్తలు విస్తృతంగా మీడియాలో ప్రసారం కావడంతో పాటు పార్టీకి, ప్రజల్లో కూడా తీవ్ర ఆందోళనలు కలిగించాయని పేర్కొన్నారు..బీఆర్ఎస్ పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం కలిగిందని నోటీసుల్లో పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మత్త పదార్థాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సంఘటనలో పైలర్ రోహిత్ రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణలు పార్టీకి తీవ్రమైన అపకీర్తిని తెచ్చిపెట్టాయని అన్నారు. అలాగే పార్టీ ప్రతిష్ఠ, విశ్వసనీయతకు భంగం కలిగించే అవకాశాలు కల్పించాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశం మేరకు ఈ నోటీసులు అందిన తేదీ నుంచి 7 రోజుల్లోపు మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై జవాబును స్పష్టంగా వివరిస్తూ సమగ్రంగా లిఖితపూర్వక వివరణ సమర్పించాల్సిందిగా నోటీసులు ద్వారా ఆదేశిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై పార్టీ నాయకత్వం సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉండాల్సిందిగా ఆదేశించారు.గడువు తేదీలోగా సంతృప్తికరమైన వివరణ సమర్పించకపోతే పార్టీ రాజ్యాంగం, నియమావళి ప్రకారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే మీపై తగిన క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

---

# కారెక్కనున్న జీవన్‌రెడ్డి?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌లో చేరగా.. అప్పటి నుంచి జగిత్యాలలో వర్గపోరు మొదలైంది. అది కాస్తా ఇటీవలి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తారస్థాయికి చేరుకుంది. తమ వర్గం వారికి మున్సిపల్ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేసిన జీవన్‌రెడ్డి.. తమ అనుచరులను ఇండిపెండెంట్లుగా పోటీ చేయించి.. గెలిపించుకుని తన సత్తా ఏంటో హైకమాండ్‌కు తెలియజేశారు. అయినప్పటికీ తనకు సరైన గుర్తింపు లేకపోవడంతో పార్టీని వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు తన అనుచరులతో జీవన్‌రెడ్డి చెప్పినట్లు సమాచారం. ఈ నెల 25వ తేదీన బీఆర్ఎస్ పార్టీలో జీవన్‌రెడ్డి చేరనున్నట్లు తెలుస్తోంది. గత 4 దశాబ్దాలుగా జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన జీవన్‌రెడ్డి.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలుగా గెలిచారు. అయితే డాక్టర్ సంజయ్ కుమార్ రాకతో కాంగ్రెస్ పార్టీలో తనకు ప్రాధాన్యం లేనందునే పార్టీని వీడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే, తన అనుచరులతో సుదీర్ఘంగా మంతనాలు జరిపిన తర్వాతే.. పార్టీ మార్పుపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

రెండేళ్ల క్రితం బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ప్రస్తుత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో జీవన్ రెడ్డికి పొసగడం లేదు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జెండా మోసిన తనకు కాకుండా, పక్క పార్టీ నుంచి వచ్చిన వారికి అధిష్ఠానం ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సమయంలో టికెట్ల కేటాయింపు నుంచి చైర్‌పర్సన్ పదవి వరకు అన్ని నిర్ణయాల్లోనూ సంజయ్ కుమార్ వర్గానికి పెద్ద పీట వేశారని, దీని వల్ల జీవన్ రెడ్డికి పార్టీలో ప్రాధాన్య తగ్గుతూ వచ్చిందని ఆయన అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తను కాదని సంజయ్ కుమార్‌కు నియోజకవర్గ పగ్గాలు అప్పగించడం, స్థానిక నిర్ణయాల్లో తన ప్రమేయం లేకుండా పోవడం ఆయనను తీవ్రంగా బాధించింది. తనకు, తనను నమ్ముకున్న అనుచరులకు పార్టీలో కనీస గౌరవం, ప్రాధాన్యత దక్కడం లేదని జీవన్ రెడ్డి భావిస్తున్నారు.

సోషల్ మీడియా ఖాతాల నుంచి కాంగ్రెస్ పేరును తొలగించడం, తన అనుచరుల సోషల్ మీడియా పోస్టులు పార్టీ మార్పును ధృవీకరిస్తున్నట్టు కనిపిస్తున్నాయి. అయినప్పటికీ బహిరంగంగా మాత్రం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు అని ఆయన కొంత సమయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ నెల 25న జగిత్యాలలో ఒక భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయాలని జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నారు. ఈ వేదికపైనే ఆయన తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, వేలాది మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌తో టచ్‌లో ఉన్నారని సమాచారం. పార్టీలో ఆయనకు సముచిత స్థానం, తగిన గౌరవం ఇస్తామని బీఆర్ఎస్ అధిష్ఠానం నుంచి గట్టిగా హామీ లభించినట్లు తెలుస్తోంది. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత పార్టీని వీడటం కాంగ్రెస్‌కు పెద్ద షాక్ అని చెప్పవచ్చు. ముఖ్యంగా జగిత్యాల నియోజకవర్గంలో ఆయనకు పటిష్టమైన క్యాడర్ ఉంది. ఆయన నిర్ణయం వల్ల కాంగ్రెస్ బలం తగ్గే అవకాశం ఉండగా, బీఆర్ఎస్‌కు ఇది ఉత్తర తెలంగాణలో పెద్ద బూస్ట్‌గా మారనుంది. జగిత్యాలలో బీఆర్ఎస్ బలం మళ్లీ పుంజుకోవడానికి జీవన్ రెడ్డి రాక ఒక వరంలా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

---

# ‘వందేమాతరం’ ఉల్లంఘనపై చర్యలేవి?

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

స్పీకర్ గారు.. మజ్లిస్ నేతల ‘వందేమాతరం’ ఉల్లంఘనపై చర్యలేవి? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణా రాష్ట్ర స్పెకర్ ను ప్రశ్నించారు.రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారనే విషయం మర్చిపోయారా?వందేమాతరం గేయం ఆలపించేటప్పుడు తప్పనిసరిగా సభ్యులంతా లేచి నిలబడి గౌరవించాలనే సంగతి తెలియదా?పవిత్రమైన అసెంబ్లీ వేదికగా మజ్లిస్ నేతలు వందేమాతరం గేయాన్ని అవమానిస్తే ప్రేక్షక పాత్ర వహించడమేంటి?రాజ్యాంగ పరిరక్షకులైన గవర్నర్, స్పీకర్, మండలి ఛైర్మన్ సాక్షిగా మజ్లిస్ నేతలు ‘‘వందేమాతరం’’ గేయాన్ని అవమానించినా మీకు పట్టదా?రాష్ట్రపతి, గవర్నర్ అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం తప్పనిసరి చేస్తూ 2026లోనే కేంద్రం ఉత్తర్వులిచ్చిన విషయం మర్చిపోయారా?వందేమాతరం గేయ ఆలాపాన సమయంలో అసెంబ్లీ నుండి వాకౌట్ చేసిన మజ్లిస్ నేతలకు ఇంతవరకు ఎందుకు నోటీసులు ఇవ్వలేదు?కాంగ్రెస్ పార్టీకి మజ్లిస్ దోస్త్ కాబట్టి నోటీసులివ్వడానికి భయపడుతున్నారా?ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో స్పీకర్ గారు ఇచ్చిన తీర్పుతో శాసన వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సడలిందిస్పీకర్ సాక్షిగా నిండు సభలోనే మజ్లిస్ ఎమ్మెల్యేలు వందేమాతరం అవమానించినా చర్యలు తీసుకోవడం లేదంటే ఏమనుకోవాలి?సీఎం రేవంత్ రెడ్డి గారు...మజ్లిస్ నేతలు ‘‘వందేమాతరం’’ను అవమానిస్తున్నప్పుడు మీతోసహా మంత్రులంతా సభలోనే ఉన్నారు కదా?సభ నియమ నిబంధనలను, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత మీకు లేదా?మీ నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని రోజు చేతిలో పట్టుకుని తిరుగుతున్నారు కదా? కి అనుగుణంగా ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలనే సోయి మీ ప్రభుత్వానికి లేదా? రాష్ట్రంలో మొట్టమొదటి రాజ్యాంగ పరిరక్షుడైన గవర్నర్ గారి సమక్షంలోనే ఉల్లంఘన జరిగినా చర్యలు తీసుకోకపోతే ప్రజల్లోకి ఏ సందేశాలు పంపుతున్నారు?కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించిన మజ్లిస్ ఎమ్మెల్యేలపై తక్షణమే చర్యలకు ఆదేశించండని విజ్ఞప్తి చేసారు.

---

# గిట్టుబాటులేక.. ఫ్రీగా టమాట

మెదక్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

మార్కెట్‌లో టమాట రేట్లు దారుణంగా పడిపోవడంతో.. ఓ రైతు మార్కెట్‌కు తీసుకొచ్చినపటను ఉచితంగా పంపిణీ చేశారు. ఫ్రీగా టమాటలు ఇస్తున్నారనే విషయం తెలియడంతో స్థానికులు ఒక్కసారిగా ఎగబడ్డారు. పండించిన పంటకు ధర లేకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరికొందరు రైతులు టమాటలను కోయకుండా పొలాల్లోనే వదిలేస్తున్నారు. ప్రస్తుతం టమాటకు ధర లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. భారీగా పెట్టుబడి పెట్టి టమాట పంటను పండించి.. కోసి మార్కెట్‌కు తీసుకువస్తే.. కనీసం రవాణా ఖర్చులు కూడా రావడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. వినియోగదారులకు మాత్రం టమాట అంత తక్కువ ధరకు దొరకడం లేదు. మధ్యలో ఉన్న దళారులే టమాటపై భారీగా లాభాలు పొందుతున్నారు. అటు రైతులు, ఇటు వినియోగదారులకు లాభాలు లేకుండా.. దళారులే కొట్టేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు.. టమాటను మార్కెట్‌కు తీసుకువచ్చి ధర లేక పారబోయడం, కనీసం మార్కెట్ ఖర్చులు కూడా రాకుండా బాధపడటం చూస్తూనే ఉన్నాం.ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ రైతు.. తాను పండించిన టమాట పంటను తీసుకుని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మార్కెట్‌కు వచ్చాడు. అయితే కిలో టమాటకు దళారులు కేవలం రూ.5 మాత్రమే చెల్లిస్తుండడంతో తీవ్ర అసహనానికి గురయ్యాడు. కొత్తగూడలో సంత కావడంతో గూడూరు మండలం భూపతిపేట గ్రామానికి చెందిన ఒక రైతు ఆటోలో టమాటాలను తీసుకొచ్చాడు. అయితే టమాట పంటను కొనుగోలు చేసేందుకు అక్కడ వ్యాపారులు ఎవరూ ముందుకు రాలేదు.దీంతో తమ గ్రామం నుంచి అంతదూరం ఆటోలో టమాట పంటను తీసుకొచ్చిన ఆ రైతు.. మళ్లీ తిరిగి ఇంటికి తీసుకెళ్లలేక అక్కడే ఉచితంగా పంచిపెట్టాడు. తాను తీసుకొచ్చిన ఆటోలో టమాటాలను ఓపెన్ చేసి.. అక్కడికి వచ్చిన వారికి ఫ్రీగా ఇచ్చేశాడు. దీంతో ఫ్రీగా టమాటాలు వస్తుండటంతో స్థానికులు భారీగా ఎగబడ్డారు.ప్రస్తుతం మార్కెట్‌లో టమాటలకు ధర లేకపోవడంతో టమాట పండించిన రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పెట్టిన పెట్టుబడి పక్కన పెడితే.. కనీసం వాటిని తెంచడానికి అయిన కూలీల ఖర్చు, మార్కెట్‌కు తీసుకొచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని.. తమ చేతి నుంచే ఎదురు ఖర్చులు చేయాల్సి వస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టమాటకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు. మరికొందరు రైతులు టమాట పంట పండినా.. ధర లేకపోవడంతో.. వాటిని తెంపితే కూలీల ఖర్చు అవుతుందని.. వాటిని అమ్మినా ఆ ఖర్చులు కూడా రావని భావించి.. పొలాల్లోనే అలాగే వదిలేస్తున్నారు. మరికొందరు రైతులు పశువులకు మేతగా టమాటలను వేస్తున్నారు. ఇంకొందరు రైతులు.. తమ పొలాల్లోకి వచ్చి ఎవరైనా ఫ్రీగా కోసుకుని వెళ్లొచ్చని ఆఫర్లు ఇస్తున్నారు. వేలకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి టమాట పంటను సాగుచేస్తే.. పంట చేతికి వచ్చిన తర్వాత రేటు దారుణంగా పడిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని వాపోతున్నారు. బయట కూరగాయల మార్కెట్లో మాత్రం వినియోగదారులకు కిలో టమాటా రూ.20 కి తక్కువకు దొరకకపోవడం గమనార్హం.

---

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని రైతులు వినియోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొక్కజొన్న కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడి రైతులు పండించిన మొక్కజొన్న అమ్మకానికి ఇబ్బంది కలగకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి కనీస మద్దతు ధరతో మొక్కజొన్నను కొనుగోలు చేయాలని కోరగా వెంటనే స్పందించిన సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్నను కొనుగోలు చేసేందుకు అనుమతివ్వగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మరియు మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మీలు, బొలిశెట్టి శివయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, మార్క్ఫ ఫెడ్ అధికారులతో కలిసి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్నల కొనుగోలు ప్రారంభించారని అదేవిధంగా రైతులకు ఇబ్బంది కలుగకుండా జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే పూర్తిస్థాయిలో మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందరాదని ఆ ప్రకటనలో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు.

---





# కాబూల్‌లో ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి

కాబూల్: అఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియాలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్ లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవా రం రాత్రి 9 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) పాక్ వై మానిక దాడి జరిపిందని ఆఫ్గనిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఫ్గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని అఫ్గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది అఫ్గాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు.

**ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేయలేదు: పాక్**

కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని ఆఫ్గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుద గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

## జగ్గారెడ్డిని పీసీసీ చీఫ్ చేస్తే 100 సీట్లు పక్కా

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

ఎప్పుడూ జనంలో ఉండే మాస్ లీడర్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. పిసిసి అధ్యక్షుడిగా జగ్గారెడ్డిని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ లాబీలో కోమటి రెడ్డి చిట్ చాట్ చేశారు. జగ్గారెడ్డి మరో పిజెఆర్.. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారని కొనియాడారు. జగ్గారెడ్డి పిసిసి చీఫ్ అయితే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు వస్తాయని తెలియజేశారు. హామ్ రోడ్ల టెండర్లు ఇంకా ఖరారు కాలేదని, కాంట్రాక్టర్లు రింగ్ అయ్యారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఎలా అంటారు? అని ప్రశ్నించారు. హరీష్ రావు రికార్డుగా మాట్లాడితే అన్నింటికీ జవాబు చెప్తానని, కమీషన్ల కోసమే కాళేశ్వరంలో నాసిరకమైన మోటార్లు ఉపయోగిస్తున్నారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు.

## బీఆర్ఎస్ పాలనలో మహిళల అభ్యున్నతిని గాలికొదిలేశారు: భట్టి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

రాష్ట్రంలోని మహిళలను మహాలక్ష్మల్లా గౌరవిస్తామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ హామీలు నెరవేర్చట్లేదని ఆరోపించడం సరికాదని అన్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపే ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ జరిగిన సందర్భంగా భట్టి మాట్లాడారు. నియోజక వర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, పేదల ఇళ్లకు రూ.5 లక్షల చొప్పున అందిస్తున్నామని తెలియజేశారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందనేది లెక్కలతో చెబుతామని, గతంలో పెండింగ్ పెట్టిన వడ్డీ లేని రుణాలను తాము క్లియర్ చేస్తున్నామని అన్నారు. ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాల లక్ష్యాన్ని పూర్తి చేస్తామని, బిఆర్ఎస్ వాళ్లు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వడ్డీలేని రుణాలు ఇచ్చి తీరుతామని భట్టి పేర్కొన్నారు.

## కొడిమ్యాలలో పెద్ద పులి సంచారం

జగిత్యాల, (వార్త వేదిక సూర్య)-మార్చి 17:

కొడిమ్యాలలో పెద్ద పులి సంచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆవును చంపి తింటున్న సీసీ ఫుటేజీని డీఎఫ్ఓ రవిప్రసాద్ విడుదల చేసారు.మహారాష్ట్ర బోర్డర్ జన్నారం మీదుగా వచ్చి కొడిమ్యాల రేంజ్ పరిధిలో ఉందని డీఎఫ్ఓ వెల్లడించారు. రెండు పశువులను పులి చంపిందని ఈ ప్రాంతంలోనే తిరుగుతుందని, ఈ పెద్దపులి ప్రత్యేక బృందం ద్వారా పట్టుకొని సురక్షిత ప్రాంతంలో వదిలేస్తామని వెల్లడించారు.





# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్ విందు

నల్గొండ టౌన్‌మార్చ్ 17(వార్త వేదిక సూర్య)

ముస్లిం సోదరులకు పోలీస్ శాఖ తరుపున రంజాన్ శుభాకాంక్షలు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నల్లగొండ పట్టణ కేంద్రంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి అధికారులు ఇఫ్తార్ విందులో పాల్గొని సౌహార్ద వాతావరణాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ హాఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ ఆమెర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, పట్టణ ప్రముఖులు, ముస్లిం మత గురువులు మరియు ఇతరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. యువత తప్పుదారులు పడకుండా సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ





తరపున రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, ఐక్యతను పెంపొందించే పవిత్ర సందర్భంగా అభివర్ణించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం మత గురువులు ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమం స్నేహభావ వాతావరణంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రజల ఇబ్బందులు లేకుండా ఎల్పీజీ సరఫరా

దేవరకొండ మార్చి17(వార్త వేదిక సూర్య):



మంగళవారం రోజు భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏ.టీ.కృష్ణ నిర్వహించినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ వాతావరణం నెలకొన్న ఈ క్లిష్ట సమయంలో కూడా దేశ ప్రజలకు ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా చర్యలు తీసుకుంటోంది. భారతీయ జనతా పార్టీ హయాంలో ఇంధన భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి కుటుంబానికి గ్యాస్ అందుబాటులో ఉండేలా కృషి కొనసాగుతోంది. నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం అంతర్జాతీయ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొంటూ, అవసరమైన గ్యాస్ సరఫరా మార్గాలను ముందుగానే సిద్ధం చేసుకుంది. దీనివల్ల ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా సరఫరా జరుగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం చేసినవే. ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ వాస్తవానికి బీజేపీ ప్రభుత్వం ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి చర్యలు తీసుకుంటోంది. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇంధన రంగంలో స్థిరత్వం లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే ప్రస్తుత బిజెపి ప్రభుత్వం సంక్షోభ సమయంలో కూడా ప్రజలపై భారం పడకుండా, సరఫరా వ్యవస్థను బలపరుస్తోంది. ప్రజలు నిజాలను గుర్తించి, కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను నమ్మకుండా దేశ అభివృద్ధికి తోడ్పడే విధానాలకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాము.

## రెడ్డి గర్జన ఉగాది పురస్కారాల్లో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ మార్చి 17(వార్త వేదిక సూర్య):



మంగళవారం రోజున హైదారాబాద్‌లోని బ్రాహ్మణపల్లి ప్రాంతంలో పరిణయ కన్వెన్షన్ లో గుర్రం పాపిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్డి గర్జన ఉగాది పురస్కారాల్లో రాష్ట్ర రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి గారితో కలిసి పాల్గొన్న పిసిసి సభ్యులు మాజీ పీఎస్ఎస్ చైర్మన్ జాలే నరసింహా రెడ్డి ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ. పౌరుషానికి పరోపకారానికి రెడ్డి కులస్తులు ప్రతీకలు సాటి మనిషికి సహాయం చేయడం మన నైజం అదే విధంగా సమాజంలోని అన్ని కులాలు వర్గాల వారిని సమత మమతా భావాలతో దగ్గరకు తీయడం రెడ్డి బంధువుల నరనరాలకు జీర్ణించుకుపోయింది. ఈ సంకల్పాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నా దృడసంకల్పంతో ఆవిర్భవించిందే రెడ్డి గర్జన అని అన్నారు. అనంతరం నరసింహారెడ్డి ని శాలువాతో సత్కరించి రాజకీయ రంగంలో ఆయన చేసిన సమాజ సేవలను గుర్తించి ఉత్తమ నాయకునిగా ఉగాది పురస్కారం అందజేయడం జరిగింది.

# ఘనంగా ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**పాల్గొన్న ఏడో వార్డు కౌన్సిలర్ హనుమంతు సాయి చందు గౌడ్**

దేవరకొండ మార్చి 17(వార్తా వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రభుత్వ పథకాల అమలు పై అవగాహన పెంచేందుకు దేవరకొండ మున్సిపాలిటీలో కార్మికులు మరియు మున్సిపల్ సిబ్బందికి





హెల్త్ క్యాంప్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ హన్మంతు సాయి చంద్ర గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవరకొండ మున్సిపాలిటీలో పనిచేసే ప్రతి కార్మిక ఆరోగ్యంగా ఉంటేనే దేవరకొండ పట్టణం కూడా సమస్యలేమీ లేకుండా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. అలాగే కార్మికుల ఆరోగ్యం పరిరక్షణకు ఇలాంటి హెల్త్ క్యాంపులు ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌ను పర్యవేక్షించండి

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోండి**

**హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ ను సస్పెండ్ చేయండి**

**పేద ప్రజలకు సరైన వైద్యం అందించి న్యాయం చేయండి**

**సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**



దేవరకొండ మార్చి 17 (వార్త వేదిక సూర్య):

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ విషయంపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ,సిబ్బంది సరి అయినటువంటి సమయపాలన పాటించకపోవడం, సరైన మౌలిక సదుపాయాలు (ఎండాకాల సమయంలో తాగునీరు లేకపోవడం) డ్రెస్ కోడ్ పాటించకపోవడం, పేషెంట్లకు తగినట్టుగా వైద్యులు ఉన్నప్పటికీ వైద్యులు అందుబాటులో లేకపోవడం, డ్యూటీ డాక్టర్ కూడా సమయపాలన పాటించకపోవడం, వైద్య సిబ్బంది డాక్టర్లు, సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ కూడా దురుసుగా ప్రవర్తించడం వలన పేద ప్రజలకు



సరైనటువంటి వైద్యం అందక ఇబ్బందులకు గురవుతున్నారు .రక్త పరీక్ష ,ఎక్స్రే కొన్ని రకాలైనటువంటి పరీక్షలు చేసేటటువంటి వ్యక్తులు పేషంట్ల దగ్గర దురుసుగా ప్రవర్తిస్తూ మా దగ్గర పరీక్షలు లేవు మేము చేయలేము బయట ప్రవేట్ హాస్పిటల్ లో చేయించుకోమని దురుసుగా మాట్లాడటం జరుగుతుంది.థైరాయిడ్ సంబంధించి పరీక్షలు చేయకపోవడం మందులు ఇవ్వకపోవడం ఇది కాక డెలివరీ సెక్షన్ లో నర్సులు ఆయాలు డబ్బులు వసూలు చేయడం ఎమర్జెన్సీ వార్డులలో కూడా పనిచేసేవారు డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది. ఈ ఎన్ టి డాక్టర్ లేకపోవడం చాలా ఇబ్బందికరంగా ఉంది. పేద ప్రజలకు సరైన వైద్యం అందించక ఇబ్బందులకు గురవుతున్నారు. హాస్పిటల్ ఒక మాయగా తయారయింది. ఇట్టి విషయంలో పై అధికారులు పర్యవేక్షించి పేద ప్రజలకు న్యాయం చేయాలి లేనియెడల పెద్ద ఎత్తున న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు ,పున్న వెంకటేష్ ,పున్న బిక్షమయ్య, భీమగోని శివగౌడ్, పెరికేటి శ్రీనివాసాచారి, చిన్న గోని శ్రీనివాస్ గౌడ్, శివ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా విద్యార్థులకు 20 వేల ఆర్థిక సహాయం

**కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ సేవలు అభినందనీయం**

**సర్పంచ్ రమావత్ రాజు నాయక్**



దేవరకొండ మార్చి 17(వార్తా వేదిక సూర్య):

కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కేశ్యతండా సర్పంచ్ ఉమావత్ రాజు నాయక్ అన్నారు. మంగళవారం కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సోలిడార్ తెలంగాణ బదిరిల ఆశ్రమ పాఠశాల క్రీడా విద్యార్థులకు 20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల ఆలిండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ది డెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 21 నుండి 23 వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగనున్న జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొననున్నారు. విద్యార్థులలో ప్రతిభ ఉన్న పేద విద్యార్థులు కావడంతో ఖర్చుల నిమిత్తం నిర్వాహకులు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులను సంప్రదించారు. ఈ సందర్భంగా తమ వంతు సహాయంగా కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వీకరించిన 20వేల రూపాయలను స్థానిక సర్పంచ్ రమావత్ రాజు నాయక్ చేతుల మీదుగా పాఠశాల నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలకు, హెల్పింగ్ హాండ్స్ సంస్థకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, పి సైదులు, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, బొడ్డుపల్లి మల్లికార్జున్, పొగాకు మల్లేష్, డబ్బు శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ కుమార్, వినోద్, సైదా నాయక్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



నల్లగొండ బ్యూరో, మార్చి 17 (వార్తా వేదిక సూర్య)

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్ అన్నారు. మంగళవారం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఉద్యోగ బాధ్యతలను సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ పథకాలను టీకాలను సకాలంలో మారుమూల గ్రామాల్లో ఉన్న పశువులకు వేయాలని అన్నారు. ప్రస్తుతం ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధక టీకాలను అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్యారమ్స్, చెస్, మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించారు. అనంతరం మహిళా ఉద్యోగులను ఆత్మీయంగా సత్కరించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి అజీముద్దీన్, కార్యదర్శి జానీ పాషా, అసోసియేట్ ప్రెసిడెంట్ సుజాత ట్రెజరర్ నాగరాజు సభ్యులు అనిత లక్ష్మణరావు సైదులు నాయక్ జీవన్ ఎల్లేష్ నవీన్ అనిత లక్ష్మణరావు నిర్మల శ్రావ్య జ్యోతిలత రాధిక శివ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పల్లేటి ఎల్లయ్య మరణం పార్టీకి తీరని లోటు

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ అంజయ్య చారి**



నాంపల్లి మార్చి17(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని కేతపల్లి గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు పల్లెటి ఎల్లయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ అంజయ్య చారి అన్నారు. మంగళవారం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వారు మాట్లాడుతూ ఎల్లయ్య సిపిఐ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొనే వ్యక్తి, అలాంటి వ్యక్తి మరణించడం గ్రామ శాఖ పార్టీ కి తీరని లోటు, ఆయన మరణం బాధాకరం, ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం కమ్యూనిస్టులుగా మన కుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన బోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు, ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, గిరి స్వామి, కానుగుల మహేష్,స్వేరో యూనియన్ అధ్యక్షులు ఆకులపల్లి నరేష్ ,బుషిపాక యాదయ్య ఉప సర్పంచ్, పల్లేటి కృష్ణ, పల్లేటి వెంకటయ్య, పల్లేటి ఈశ్వర్, కాశీ మల్ల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి కాలువకు 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేయాలి

**ఈఎల్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం**

**గట్టుప్పల.మార్చి 17.వార్త వేదిక సూర్య:** ప్రభుత్వం ఎదుల రిజర్వాయర్ నుంచి డిండి కలువకు 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేయాలని ఈఎల్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ రాములు కు వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను డిండి ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలకు తాగు, సాగునీటిని అందించాలని కోరారు. ఎదుల రిజర్వాయర్ నుంచి ఇరువైపులా 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేసి కరువు కాటకాలు ఫ్లోరిన్ బాధితులతో నిండిపోయిన ఈ ప్రాంతానికి కృష్ణా జలాలను వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదలశాక మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోరిగే శంకర్, నాగరాజు,మనోజ్,శంకర్, ప్రవీణ్,వివేక్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మందుల శ్యామయేల్ ఇంటిపై దాడికి బీజేపీ క్షమాపణ చెప్పాలి

**ఎర్ర కృష్ణ జాంభవ్**



**దేవరకొండ మార్చ్ 17(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలో స్థానిక కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శ్యామయేల్ ఇంటిపై దాడికి బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సి సెల్ రాష్ట్ర చైర్మన్‌గా పదవిబాధ్య తలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కావాంపల్లి సత్యనారాయణ గారి సభలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శ్యామయేల్ గారు మాట్లాడిన మాటలను అపార్థం, వక్రీకరణ చేసుకొని మనువాద పార్టీలు, నాయకులు వారి ఇంటిపై దాడి చేసి, అసభ్య పదజాలంతో దుశించిన వారి పై కఠిన చర్యలు తీసుకోని,వారికీ క్షమాపణలు తెలియజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ, బీజేవైఎం నాయకుల దిష్టిబొమ్మను దహనం చేస్తామని సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ పథకాలు ఓర్వలేక రాష్ట్ర నాయకులపై లేనిపోని అబండాలు మోపుతూ సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో చేసినటువంటి ప్రజాప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యేలు మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ప్రభుత్వాన్ని బద్నామ్ చెయ్యాలని చూస్తున్న బిజెపి నాయకులకు అదేవిధంగా బీజేవైఎం నాయకులు రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వంలో కచ్చితంగా శిక్ష తప్పని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి చర్యలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వారిపై క్రమశిక్షణ చైర్యలు తీసుకోని వారిని పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలను 420 హామీలను వెంటనే అమలు చేయాలి

**బీజేపీ తిప్పర్తి మండల శాఖ డిమాండ్ చేస్తుంది**




**నల్గొండ టౌన్ మార్చ్ 17(వార్త వేదిక సూర్య)** ఈరోజు తిప్పర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు వంగూరి రవి ఆధ్వర్యంలో తిప్పర్తి మండల తహసిల్దార్ గారికి 6 గ్యారంటీలు 420 హామీలు తక్షణమే అమలు చేయాలని అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వంగూరి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు గ్యారంటీలు అమలు చేయకుండా రెండు సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తుంది అని అన్నారు అలాగే కార్యక్రమ ముఖ్య అతిథులు రాష్ట్ర నాయకులు లివిరెల్లి చంద్రశేఖర్ లి మాట్లాడుతూ లివృద్ధులకు వితంతువు (4000)లకు వికలాంగులకు(6000) పెన్షన్లు పెంచాలని, విద్యార్థులకు నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ సక్రమంగా అమలు చేయాలని,మహిళా విద్యార్థులకు స్కూటీలు ఇవ్వాలని, మహిళలకు 2500 రూపాయలు నెలకు అందివ్వాలని, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీలకు 15 వేల రూపాయలు చెల్లించాలని , రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతుబంధు క్రింద ఎకరాకు 15 వేల రూపాయలకు పెంచాలని, దళిత బంధు కింద 15 లక్షల రూపాయలు అందివ్వాలని, భూమి లేని పేదలకు భూ పంపిణీ చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇవ్వాలని ఇలా ఎన్నో ఎన్నో రకాల హామీలు తక్షణమే అమలు అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నకరికంటి మహేష్ మండల ఉపాధ్యక్షులు నల్లబోతు రమేష్ మండల సీనియర్ నాయకులు ప్రశిక్షణ కన్వీనర్ పగిడోజు బ్రహ్మాచారి జిల్లా నాయకులు మైనం మల్లయ్య, మండల కార్యవర్గ సభ్యులు నిదునూరి శ్రీనివాస్ యువ మోర్చా మండల అధ్యక్షులు దేశోజు శివశంకర్ గాదీజ మోర్చా మండల అధ్యక్షులు మద్రి సతీష్ మండల నాయకులు ఉప్పల మల్లిక్ బూత్ అధ్యక్షులు వనపర్తి కోటేష్ ఏర్పుల సురేష్ మామిడి సందీప్ కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిరంచెరువు గ్రామంలో ముస్లిం మహిళలకు రంజాన్ ఈద్ తోఫాలు పంపిణీ



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 17 (వార్త వేదిక సూర్య) :** పిరంచెరువు గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం మహిళలకు ఈద్ తోఫాలు పంపిణీ చేశారు. రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈద్ తోఫాలను మహిళలకు అందజేశారు. రంజాన్ మాసంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పేద ప్రజలకు సహాయం అందుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అబ్దుల్ రజాక్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ సాదిక్, మహమ్మద్ ఆమిన్, షేక్ మక్బూల్, సయ్యద్ అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# శివపురి కాలనీలో సమస్యల వెల్లువ

**శివపురి కాలనీలో సమస్యల వెల్లువ**

**బీఆర్ఎస్ మీ సమస్య మా బాధ్యత పర్యటన**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 17 (వార్త వేదిక సూర్య) :** మణికొండ పరిధిలోని శివపురి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీ సమస్య–మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కాలనీలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. కాలనీలో ప్రధానంగా సీసీ రోడ్లు నిర్మాణ సమయంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సరైన రక్షణ కల్పించకపోవడం వల్ల మాన్హోల్స్‌లో మట్టి చేరి మురుగు తరచూ బయటకు పొర్లిపోతుందని ప్రజలు వాపోయారు. లే అవుట్‌లో గుర్తించిన ఓపెన్ స్పేస్‌ను ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోకపోవడంతో, అక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేశారు. వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని కాంపౌండ్ వాల్ నిర్మించి హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. విద్యుత్ సమస్యల విషయంలో రోడ్ నం.2లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, గణేష్ మండపం వద్ద ఓవర్‌హెడ్ కేబుల్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే మలుపుల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలనీలో పరిశుభ్రత లోపం తీవ్రంగా ఉందని, ముఖ్యంగా క్రిస్టియన్ సమాధి స్థలం మరియు బుల్కాపూర్ నాళా చెత్తతో నిండిపోయి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని గుర్తించారు. శివపురి కాలనీ సమీపంలోని ఆర్టీఏ కార్యాలయం కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు రహదారిపై ప్రయాణించ డంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాబట్టి ఆ కార్యాల యాన్ని ఇతర అనుకూల ప్రదేశానికి తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జై రామ్, భాను చందర్, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్, బొడ్డు శ్రీధర్, తిరుపతి, మంజు, దేవి ప్రియలు పాల్గొన్నారు.







# రాంబాగ్‌లో ప్రభుత్వ భూమి రక్షణ

**ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు ప్రజల కృతజ్ఞతలు**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 17 (వార్త వేదిక సూర్య) :** రాంబాగ్ పరిసర ప్రాంతాల్లో దేవాలయాల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమ ఆక్రమణల నుంచి రక్షించడంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కీలక పాత్ర పోషించినట్లు స్థానిక ప్రజలు తెలిపారు. ఈ మేరకు వారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాంబాగ్ రామాలయం, శివాలయం, కాలా హనుమాన్ దేవాలయం పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూమిపై కొంతకాలంగా ఆక్రమణలు కొనసాగుతున్నాయి. ఈ సమస్యపై రాంబాగ్, పాండురంగ నగర్, హుడా కాలనీ, అత్తాపూర్, నంది ముసలైగూడ, హైదర్‌గూడ, ఉప్పర్‌పల్లి, శాంతి నగర్ ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ఆక్రమణలను తొలగించే చర్యలు చేపట్టించారు. దీంతో దేవాలయాల పరిసర ప్రాంతం మరియు ప్రభుత్వ భూమి రక్షించబడిందని ప్రజలు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యేకు స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థలు, స్థానిక బస్తీ నాయకులు కలిసి సహకరిం చారు. ఈ కార్యక్రమంలో సామా ఇంద్రపాల్ రెడ్డి, అమరేందర్ భాస్కర్ గౌడ్, మిడ్దెల సురేష్ రెడ్డి, ఎన్. మల్లారెడ్డి, కొమురయ్య, విజయ్ వెంకట్ రెడ్డి, మయ్యడం రామేశ్వర్ రావు, వనం శ్రీరామ్ రెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, బంటి రాజు, గణేష్, అమర్ రెడ్డి, రాజు పల్వాన్, లక్షణ్ పాల్గొన్నారు.




# తక్కువ ధరలో సమ్ సంగ్ స్మార్ట్ సెల్ ఫోన్స్ ఆఫర్ పేరుతో మోసం.. నలుగురు అరెస్ట్

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 17 (వార్త వేదిక సూర్య) :** తక్కువ ధరలో స్మార్ట్ మొబైల్ ఫోన్లు అందిస్తామని చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తున్న గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కమిషనర్ టాస్క్ ఫోర్స్, శంషాబాద్ జోన్ పోలీసులు, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పోలీసులతో కలిసి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, ప్రధాన నిందితుడు ఎస్. విజయ్ కుమార్ 2021లో ఈ మోసానికి శ్రీకారం చుట్టాడు.



టెలీకాలర్ల ద్వారా ప్రజలకు ఫోన్ చేసి సమ్ సంగ్ మొబైల్ ఫోన్ కేవలం రూ.3,500/–కి” అని చెప్పి ఆర్డర్లు తీసుకునేవారు. అయితే, ఆర్డర్ ఇచ్చిన వారికి పోస్టల్ పార్సిల్ ద్వారా మొబైల్ ఫోన్ల బదులుగా బ్లూటూత్ స్పీకర్లు, టంబ్లర్లు, హర్బల్ ఉత్పత్తులు పంపిస్తూ మోసం చేశారు.ఈ గ్యాంగ్ 2021 నుండి ఇప్పటి వరకు సుమారు




3,880 మందిని మోసం చేసి భారీ మొత్తంలో డబ్బులు సంపాదించినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల వద్ద నుండి కంప్యూటర్లు, ల్యాప్‌టాప్లు, మొబైల్ ఫోన్లు, ల్యాండ్‌లైన్ ఫోన్లు, సిమ్ కార్డులు, బ్లూటూత్ స్పీకర్లు, టంబ్లర్లు, హర్బల్ ఉత్పత్తులు, అలాగే రూ.1,40,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. గూఢ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు నిందితులను పట్టుకుని, తదుపరి విచారణ కోసం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ ఆపరేషన్‌ను అదనపు డీసీపీ ఎం. ఇక్బాల్ సిద్ధిక్వి పర్యవేక్షణలో నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. తక్కువ ధరల ఆఫర్ల పేరుతో వచ్చే కాల్స్, సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.



# మండల అభివృద్ధిపై స్థానిక నాయకులు దృష్టి పెట్టాలి

**మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం**

**గట్టుప్పల.మార్చి 17.వార్త వేదిక సూర్య:** మండల అభివృద్ధి విషయంలో స్థానిక నాయకులు దృష్టి పెట్టాలని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి చేయకుండా గత ప్రభుత్వంలో మంజురైన నిధులను కూడా రద్దు చేయడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. మండలనికి అనుసంధానమైన రోడ్లు గట్టుప్పల నుండి వాయిలపల్లి గట్టుప్పల నుండి పుట్టపక ఇడికూడా నుండి నారాయణ పురం డబుల్ రోడ్డుకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. మండలం లో అద్దె భవనలలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ హయాంలో చేనేత కార్మికులకు చేనేత క్లస్టర్ కింద మంజూరు చేసి 500 మొగ్గలు పంపిణీ చేశామని ఇంకా 150 మందికి పైగా కార్మికుల కు మొగ్గలు ఆసు యంత్రాలు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మంజూరు చేసి కార్మికులకు అందజేయాలని కోరారు. పెండింగ్ ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులో తీసుకరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పున్న కిశోర్, చిలుకూరి ఆంజయ్య కర్నాటి వెంకటేశం, బావండ్ల శ్రీనివాస్, పున్న ఆనంద్, నారని జగన్, జూలూరు పురుషోత్తం, నేలంటి వెంకటేశం, చెరిపల్లి నాగేష్, ఖమ్మం రాజశేఖర్ పెదగాని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మెడిబావిలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల



**సికింద్రాబాద్, మార్చి 17(వార్త వేదిక సూర్య)** మెడిబావి సీతారాంనగర్ లో మంగళవారం మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పర్యటించారు. డ్రైనేజీ ఓవర్ ఫ్లో ఎక్కువగా ఉందని స్థానికులు మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ దృష్టికి తీసుకురాగా ఆ ప్రాంతాన్ని సందర్శించారు ఇప్పటికే నూతన డ్రైనేజీ లైన్ పనులు జరుగుతున్నాయని ఆ కారణంగా కొంత సమస్య ఉందని పనులు పూర్తి కాగానే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు ఈ విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకోగా డ్రైనేజీ లైన్ కి నూతన ఛాంబర్ ఏర్పాటు చేయాలని మరియు ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతుందని దాని వల్ల ఇబ్బంది అయుతుందని అన్నారు అలాగే చెత్త బండి వాళ్ళతో ఇబ్బందిగా మారిందని దురుసుగా ప్రవర్తిస్తున్నారు అని తెలుపగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్ర మంలో జలమండలి మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో బోర్ మరమ్మతు

## డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనంజయ

మైలర్ దేవ్ పల్లి,మర్చి 17 (వార్త వేదిక సూర్య) : లక్ష్మిగూడా రాజీవ్ గృహకల్ప ఫేస్-1లో వాటర్ సంప్ బోర్ దెబ్బతి నడంతో తాగునీటి సమస్య తలెత్తింది. విషయం తెలుసుకున్న మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనంజయ, మాజీ అధ్యక్షుడు టి. ప్రేమ్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. తదుపరి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో అధికారులను వెంటనే పిలిపించి బోర్‌ను మరమ్మతు చేయించారు. దీంతో కాలనీ ప్రజల తాగునీటి సమస్య తక్షణమే పరిష్కారమైంది. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో పాటు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు శరణమ్మ, తిరుపతి గౌడ్, బండారి యాదగిరి, సిద్ధి రాములు, ఎండి వాజిద్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో పని ఒత్తిడి తట్టుకోలేకనే ఎలక్ట్రిక్ బస్సులు యాక్సిడెంట్లు

నల్గొండ టౌన్ మార్చ్ 17(వార్త వేదిక సూర్య) వాపోతున్న ఎలక్ట్రిక్ జేబీయం(వజ) బస్సు డ్రైవర్లు. శ్రమ దోపిడి చేసి సొమ్ములు చేసుకుంటున్న జేబీఎం ఏజెన్సీ యాజమాన్యం. లేబర్ యాక్ట్ ప్రకారంగా ఎనిమిది గంటలు మాత్రమే డ్యూటీ ఉండాలి. కానీ సంస్థ మాత్రం బస్సు డ్రైవర్లకు 15 గంటల పని చేయిస్తూ 22,000 జీతం ఇస్తున్నామని 4000 జూట కటింగ్లు. చేతికి 18,000 జీతం వస్తుందా లేదా అని సందిద్దంలో డ్రైవర్ జీవితం.

### బస్సు పై గీతపడ్డ సస్పెండ్...

ఎదుటివారి ప్రాణం పోయినా పర్లేదు కానీ బస్సుకి మాత్రం ఏమి జరగవద్దు అనే ధోరణిలో యాజమాన్యం. ముప్పు తిప్పలు పడుతూ పగలనకా రాత్రనకా డ్యూటీలు చేస్తూ నిద్ర మబ్బులో కూడా డ్రైవింగ్ చేయిస్తున్న ఏజెన్సీ. చెప్పుకోలేని స్థితిలో జేబీఎం ఎలక్ట్రిక్ వాహనాల సిబ్బంది. తిండి తినడానికి కూడా టైం సరిగా ఇవ్వటం లేదని వాపోతున్న డ్రైవర్లు. కండక్టర్ డ్యూటీ కూడా డ్రైవర్ పనే. దుడ్డు తగ్గిందా! పనిష్మెంట్ మామూలుగా ఉండదు. ఆర్టీసీకి అధికారం లేకుండానే ప్రైవేట్ కార్పొరేట్ సంస్థ పెత్తనం.? పని ఒత్తిడితో ఎలక్ట్రిక్ బస్సులు నడిపి ప్రజల పాణాలు బలికొంటున్న జేబీఎం సంస్థ డ్రైవర్లు. సంస్థను డ్రైవర్లు ప్రశ్నిస్తే సంస్థ నుంచి వైదొలగిస్తున్న వైనం. వీరికి వ్యతిరేకంగా యూనియన్లు ఏర్పాటు చేసుకుంటే కఠిన చర్యలే! అంటూ ట్రైనింగ్ లోనే వార్నింగ్లు ఇచ్చిన యాజమాన్యం. అన్నిచోట్ల జేబీఎం వాహనాల యూనియన్ లో ఉన్న నల్లగొండలో మాత్రం యూనియన్ పెట్టకూడదని స్ట్రీట్ వార్నింగ్.? శ్రమ దోపిడి చేస్తున్న జేబీఎం యాజమాన్యంపై ఉన్నతాధికారులు మౌనం, చర్యలు శూన్యం.? లేబర్ యాక్ట్ ప్రకారం డ్యూటీ సమయం ఉంచి సరిపడా జీతం ఇయ్యాలని కోరుకుంటున్నా జేబీయం డ్రైవర్లు.





# మానవత్వాన్ని చాటుకున్న కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, మార్చి 17(వార్త వేదిక సూర్య) టిఆర్టి క్వార్టర్స్ ప్రాంతంలో మతిస్థిమితం లేని ఓ మహిళ ఒక అపార్ట్‌మెంట్ ఎదుట అనుమానాస్పదంగా ఎక్కువ సమయం పాటు కూర్చుని ఉండడం స్థానికుల దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని వారు వెంటనే మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దృష్టికి తీసుకువెళ్లారు.సామాజిక బాధ్యతతో స్పందించిన డాక్టర్ సామల హేమ గారు పరిస్థితిని పరిశీలించి ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ మహిళను ప్రశ్నించారు. అయితే ఆమె తన పేరు “లక్ష్మి” అని మాత్రమే తెలిపి, ఇతర వివరాలను చెప్పలేకపోయింది. ఆమె మానసిక స్థితి సరిగా లేనట్లు పోలీసులు గుర్తించారు.పోలీసులు ఆమెకు తక్షణ అవసరమైన సహాయం అందిస్తూ, సురక్షిత ప్రాంతానికి తరలించే చర్యలు చేపట్టారు. అలాగే, ఆమె కుటుంబ సభ్యులను గుర్తించేందుకు మరియు ఆమెకు అవసరమైన వైద్య సహాయం అందించేందుకు సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుంటున్నారు.

# అర్హులైన రైతులు రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకోవాలి

మోత్కూరు, మార్చి 17 (వార్తా వేదిక సూర్య): యాసంగి పంటలకు 28బి 02బి2026 వరకు డిజిటల్ సంతకంతో పొందిన పట్టాదారు పాస్ బుక్ రైతులు రైతుభరోసాకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పాసుబుక్ లు ఉండి దరఖాస్తు చేసుకొని రైతులకు, గతంలో ఇచ్చిన బ్యాంకు ఖాతా మార్పు చేసుకున్న రైతులకు రైతు భరోసా అవకాశం ఉందన్నారు. ఈ రైతు భరోసాకు మండల పరిధిలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయం (రైతు వేదిక) కార్యాలయంలో దరఖాస్తులు ఈ 24 వరకు చేసుకో వాలని సూచించారు. గతంలో రైతు భరోసా పథకం లబ్ధి పొందుతున్న రైతులు మళ్లీ ఈ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కొత్తగా రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకునే రైతులు భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ , రైతు భరోసా అప్లికేషన్ ఫారంతో తీసుకురావాలని కోరారు.



# ప్రశాంత మైన వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

రామన్నపేట ( వార్త వేదిక సూర్య )మార్చి 17 మంగళవారం రోజున యదాద్రి భోనగిరి జిల్లా ఎస్పీ ఆకాన్ని యాదవ్ , ఐపీస్ గారి ఆదేశానుసారం రంజాన్ పండుగ సందర్భంగా పోలీసు స్టేషన్ లో పీస్ కమిటి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్ఐ డి. నాగరాజు మాట్లాడుతూ రంజాన్ పశీడుగను స్నేహబావంతో మరియు కులమత బేదం లేకుండా జరుపుకోవాలని ఎటువంటి అవంచనియ సంగటనలు జరగకుండా పండుగను చేసుకోవాలని కమిటి సభ్యలను కోరినారు,

అదేవిదంగా రంజాన్ పండుగ తరువాత వచ్చే ఉగాది పండుగను మరియు శ్రీరామనవమి పండుగను కూడా కులాలకు అతీతంగా అందరు కలిసి జరుపుకోవాలని కోరినారు, ఇట్టి కార్యక్రమం లో రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉపసర్పంచ్ రమేష్ మరియు వీణ.అన్వర్ ఇతర సభ్యులు మరియు పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాంచారిపేట గ్రామ శాఖ అధ్యక్షుడుగా కల్లూరి సత్యనారాయణ గౌడ్

మోటకొండూరు/వార్త వేధిక సూర్య : కాంగ్రెస్ పార్టీ నాంచారిపేట గ్రామ శాఖ అధ్యక్షుడుగా కల్లూరి సత్యనారాయణ గౌడ్ నియమితులయ్యారు.ఈ మేరకు మోటకొండూరు మండల అధ్యక్షుడు గంగపురం మల్లేష్ నియమకపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం ఏర్పాటు చేసి సత్యనారాయణ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైల్ల వినోద సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ శర్మ, ముసుకు బాల్ రెడ్డిలు పాల్గొన్నారు.



# మైలార్‌దేవ్‌పల్లిలో మురుగు కష్టాలు తీర్చండి

## జలమండలి అధికారులకు టీడీపీ సీనియర్ నాయకులు ఉ ఉస్కామూరి విజయ్ కుమార్ వినతి

## సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన అధికారులు

మైలర్ దేవ్ పల్లి, మర్చి 17 (వార్త వేదిక సూర్య) : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉస్కామూరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళ వారం జలమండలి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉస్కామూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ, డివిజన్ వ్యాప్తంగా ఉన్న శాంతి నగర్, టీఎన్జీఓఎస్ కాలనీ, హౌసింగ్ బోర్డు, మధుబన్ కాలనీ, గగన్ పహాడ్, లక్ష్మి గూడ, మరియు వాంబే కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయా రైందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీలు తరచుగా మూసుకుపోవడం వల్ల మురుగు నీరు రోడ్లపైకి ప్రవహిస్తోందని, దీనివల్ల కాలనీ వాసులు నరకయాతన అనుభవిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరి స్థితి మరింత దారుణంగా మారి, ఇళ్లలోకి మురుగు నీరు చేరే ప్రమాదం ఉందని, తక్షణమే పూడికతీత పనులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశా రు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జలమండలి అధికారులు స్పందిం చాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన జలమండలి జనరల్ మేనేజర్ సానుకూ లంగా స్పందించారు. పైన పేర్కొన్న కాలనీల్లో ఉన్న సమస్యలను త్వరలోనే పరిశీలించి, మరమ్మత్తు పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిబాబు, శంకర్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ నేత, సంగప్ప, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాలు

## పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్ , తీగుళ్ల శ్రీనివాస్, ఎండి ఖయ్యూం




భగత్ సింగ్ 95వ వర్ధంతి వారోత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ గడ్డం వెంకటేష్ ఎండి ఖయ్యూం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు పెరుగుతున్న మతోన్మాద భావాజాలం యువత మీద ప్రభావం చూపి కులాల పేరుతో మతాల పేరుతో విచ్ఛిన్నం చేయాలని చూస్తుందని భగత్ సింగ్ కులాంతరాలు లేని సమాజం కోసం మతోన్మాదం అంతమొందించడం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన యోధుడని అలాంటి యోధుని వర్ధంతి వారోత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని ప్రస్తుతం దేశంలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని బిజెపి కాంగ్రెస్ మరింత పెంచి పోషిస్తుందని దీనిపై యువత పోరాటాల్లోకి రావాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాలు గ్రామాలలో బహుముఖ కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించాలని వారు అన్నారు. వీరితోపాటు సాతిరి మనోజ్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు



మోటకొండూరు/వార్త వేధిక సూర్య : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల మన తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ సుదగాని నవీన్ గౌడ్ కూతురు హన్విక మొదటి పుట్టినరోజు వేడుకలు మండలంలోని వర్టూరు గ్రామంలో ఉన్న వైఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల జర్నలిస్టులు పాల్గొని పాపకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. పాల్గొన్న వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చామాల మహేందర్ రెడ్డి (వార్త), ఉపాధ్యక్షుడు షేక్ ఉస్మాన్ (ప్రజా పక్షం), ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు (క్యాన్యూస్), కోశాధికారి కంది చంద్రకళా రెడ్డి (రాయల్ పోస్ట్), సహాయ కార్యదర్శి కోల పరుశురాములు (నేటి వాస్తవాలు), మచ్చ రమేష్ (ప్రజా సాక్షి ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో)లు ఉన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో బీజేపీ ఐటీ విభాగానికి కొత్త ఇన్‌చార్జ్ వెంకట్ రమణ గుప్త నియామకానికి నేతల అభినందనలు



మైలర్ దేవ్ పల్లి, మర్చి 17 (వార్త వేదిక సూర్య) : బీజేపీ రంగారెడ్డి జిల్లా ఐటీ ఇన్‌చార్జ్‌గా నియమితులైన వెంకట్ రమణ గుప్తకు మైలార్దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బాబుల్ రెడ్డి నగర్‌కు చెందిన వెంకట్ రమణ గుప్త బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకట్ రమణ గుప్త 2001 సంవత్సరం నుంచి బీజేపీకి అంకితభావంతో సేవలందిస్తూ, పార్టీ సిద్ధాంతాలు మరియు నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఐటీ రంగంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తూనే, పార్టీ కార్యక్రమాల్లో చురు కుగా పాల్గొంటూ నిజాయితీ గల కార్యకర్తగా గుర్తింపు పొందారు.ఈ సంద ర్భంగా నిర్వహించిన శాలువా సన్మానం కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయ కులు అడికే రాజు, వై నర్సు రెడ్డి, బల్ల శ్రీనివాస్ యాదవ్, గురుడి అంజి, కొండల, వేణు, జోగు విజయ్, ప్రేమ్, మహేష్, వినోద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

**డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం: జిల్లా కలెక్టర్ చిత్రా మిత్రా**




**కరీంనగర్, మార్చి 17 (వార్తా వేదిక సూర్య)**

మాధకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమిష్టి కృషితో డ్రగ్స్ రహిత కరీంనగర్ గా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కాన్షియస్ నెస్ క్లబ్బులు చురుగ్గా పనిచేసే విధంగా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని పలు సంక్షేమ శాఖ అధికారులను కూడా డ్రగ్స్ నివారణ కార్యక్రమాల్లో, సమావేశాలు భాగస్వాములను తెలిపారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళికలను డ్రగ్స్ నిర్మూలన ఒక ముఖ్యమైన అంశమని తెలిపారు. అందుకు తగిన రీతిలో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలోని యాంటీ డ్రగ్ కమిటీలు చురుగ్గా పనిచేస్తున్నాయని తెలిపారు. వివిధ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని అన్నారు. ప్రజా రవాణా ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిషేధిత ఇంజక్షన్లు, టాబ్లెట్లు వినియోగించినా, సరఫరా చేసిన బాధ్యులపై క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. జిల్లాలో గత రెండు నెలల్లో డ్రగ్ సంబంధిత కేసులు 3 నమోదు కాగా ఆరుగురిని అరెస్టు చేశారు. 578 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, నెంబర్లు రాజేంద్రప్రసాద్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్స్ విద్యార్థుల భిక్ష కాదు హక్కు

**ఏబివిపి సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ**

**పెండింగ్ లో ఉన్న 9,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్**

**వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం**




**హైదరాబాద్, మార్చి 17 (వార్తా వేదిక సూర్య)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) సికింద్రాబాద్ జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న 9,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మ దహనం చేసారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యారంగానికి కనీసం 15శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మార్చి 20న ప్రారంభమయ్యే అసెంబ్లీ బడ్జెట్లో కేటాయించాలని కోరారు. విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా కమీషన్ నివేదికను తిరస్కరించాలని, పెంచిన ఇంజనీరింగ్ ఫార్మా కళాశాలలలో ఫీజుల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేసారు. విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడంతో విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే విద్యాశాఖమంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గౌతమ్,బేగంపేట్ టౌన్ సెక్రటరీ పవన్,పీజీ కాలేజీ ప్రెసిడెంట్ అభి, సెక్రటరీ పుండలీక్,శివరాజ్, వెంకట్,రమన్, చెన్నాయ, ఫారహన్ నాయకులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా గోవింద్ నాయక్ మృతి

**ఖానాపూర్, మార్చి 17 (వార్తా వేదిక సూర్య)**

లిఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర గోవింద నాయక్ మంగళవారం ఆయన స్వగ్రామం లింగాపూర్ లో మృతి చెందారు. గోవింద నాయక్ గారు తొలిసారిగా తెలుగుదేశం పార్టీ ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1985 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్ (ఎస్టీ) నియోజకవర్గం నుండి పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తరువాత 1989లో ఓటమి పాలైనప్పటికీ, పట్టువదలక 1994 ఎన్నికల్లో మళ్ళీ టీడీపీ తరపున పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ పిలుపుతో ఆయన తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుత బీఆర్ఎస్) లో చేరారు. 2004 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు. ఆ సమయంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన భార్య నిర్మల నాయక్, కోడలు అజ్మీర రేఖా నాయక్ కూడా ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లో కొనసాగారు.

# కొడిమ్యాలలో పెద్ద పులి సంచారం

**జగిత్యాల, మార్చి 17 (వార్తా వేదిక సూర్య)**



కొడిమ్యాలలో పెద్ద పులి సంచారం తో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆవును చంపి తింటున్న సీసీ ఫుటేజీని డీఎఫ్ఓ రవిప్రసాద్ విడుదల చేసారు. మహారాష్ట్ర బోర్డర్ జన్నారం మీదుగా వచ్చి కొడిమ్యాల రేంజ్ పరిధిలో ఉందని డీఎఫ్ఓ వెల్లడించారు. రెండు పశువులను పులి చంపిందని ఈ ప్రాంతంలోనే తిరుగుతుందని, ఈ పెద్దపులి ప్రత్యేక బృందం ద్వారా పట్టుకొని సురక్షిత ప్రాంతంలో వదిలేస్తామని వెల్లడించారు.

## భగత్సింగ్, రాజ్గురు, సుఖ్దేవ్ల ఆశయాల సాధన కోసం

# విద్యార్థులు, యువకులు పాటుపడాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి శంకర్**



నల్లగొండ బ్యూరో, మార్చి 17 (వార్తా వేదిక సూర్య)

నల్లగొండ. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా నల్లగొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నేటినుంచి ఈ నెల 23వరకు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ల వర్ధంతి సందర్భంగా విద్యార్థి, యువజన స్మారకోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు దోడ్డికోమరయ్య భవనం నుండి ప్రకాశం బజార్ స్థానిక క్లాక్ టవర్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గల్లి స్థాయిలో కూడా త్యాగాలు చేయని వారిని డిల్లీ స్థాయిలో ప్రచారం చేస్తున్నాయి. తప్ప భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ల త్యాగాలను ప్రచారం చేయడానికి జంకుతున్నాయి. 23 సంవత్సరాల వయస్సులో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు తృణప్రాయంగా పెట్టిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ లకు భారత రత్న అవార్డు ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం జంకుతున్నారు. భగత్ సింగ్ అందించిన స్ఫూర్తి తో నేటి సమాజంలో విద్యార్థులు, యువకులు వారి ఆశయం సాధనాలు ముందు కు తీసుకు పోవడం కోసం పెద్ద ఎత్తున విద్యార్థి, యువజన సంఘాలు బలమైన పోరాటాలు నిర్వహించి విద్యార్థి, యువకులతో నిజమైన దేశ భక్తి పెంపోందేవిధంగా చూడాలని అన్నారు. భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ స్పూర్తితో విద్యార్థులు, యువకులు గంజాయి , డ్రగ్స్ కు మాదక ద్రవ్యాలకు ఆన్ లైన్ బెట్టింగ్లకు దూరంగా వుంటూ ఉన్నతమైన స్థానాల్లో ముందుకు పోయే విధంగా ఈ పోటి ప్రపంచంలో నిలబడాలంటే చదువు ఒకటే మార్గమని చదువు కునే నేటి, విద్యార్థులు యువకులు ఆవిధంగా కృష్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ది వైఎఫ్ఐ జిల్లా ఉపధ్యక్షులు పూలెంల్ల శ్రీకర్ , డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శికట్టెల లింగస్వామి, నాయకులు, కోరే రమేష్, ముస్కు రవిందర్, మారుపాక కిరణ్, పంది నరేష్, సైఫ్,అరూరి ప్రణీత్, జగదీష్, కండె యాదగిరి, బోడ్డు పల్లి నరేష్, అంజి, బాలరాజు, పోకల శశి, శ్రవణ్, నవదీప్, వర్షిత్, హరి తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**టిటిడి జేఈవో డా. ఎ. శరత్**

**తిరుపతి, మార్చి 17 (వార్తా వేదిక సూర్య)**

టీటీడీ విద్యాసంస్థల్లో వచ్చే ఏడాది నుండి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ సూచించారు. మంగళవారం ఎస్వీ ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో డీఈవో శ్రీ వెంకట సునీలు, టిటిడి కళాశాలలు, పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర మార్గదర్శకత్వంలో విద్యాసంస్థల్లో పలు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జ్ఞానం, నైపుణ్యాలు, విలువలను పెంపొందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు కలిసి పని చేయాలని తెలిపారు. విద్యార్థుల చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు పర్యవేక్షణ, మార్గదర్శకత్వం, ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. విద్యార్థులను వారి ప్రతిభ ఆధారంగా గ్రూపులుగా విభజించి, ప్రతి గ్రూపులో అన్ని రకాల విద్యార్థులు ఉండేలా చూసి, మంచి ప్రతిభ కలిగిన వారు ఇతరులకు సహాయం చేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించాలని, చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఉపాధ్యాయులు పాఠాలు మరింత బాగా బోధిస్తే పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు. అలాగే ఉపాధి ఆధారిత కోర్సులు, కొత్త విద్యా విధానంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను సకాలంలో నవీకరించాలన్నారు. డిజిటల్ బోధన పద్ధతులు, స్మార్ట్ క్లాసులు ఉపయోగించాలని, ముందుగానే లెసన్ ప్లాన్ సిద్ధం చేసి బోధించే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్ తో పాటు వారి పురోగతిని నిరంతరం నమోదు చేయాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి, విద్యార్థుల సంక్షేమంపై కూడా దృష్టి పెట్టాలన్నారు.





# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**మాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా ఇంచార్జ్**

**ముదిగొండ ఎల్లేష్ మాదిగ**

**దేవరకొండ మార్చ్ 17(వార్త వేదిక సూర్య ):**

ఉమ్మడి నల్లగొండ జిల్లా, ప్రస్తుతం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఇంటిపై బీజేవైఎం నాయకుల దాడిని మాదిగ హ క్కుల దండోరా ఎంహెచ్డి నల్గొండ జిల్లా పక్షాన, జిల్లా ఇన్చార్జ్ ముదిగొండ ఎల్లేష్ మాదిగ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు, ప్రజలతో ఎన్నుకోబడిన ఒక ప్రజా ప్రతినిధి, నియోజవర్గానికి శాసనసభ్యులు మందుల సామెల్ లాంటి నాయకుల ఇండ్లపైన దాడులు చేస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు, హైదరాబాద్ బోడుపల్లో ఎమ్మెల్యే నివాసంపై బిజెపి నాయకులు క్రూర మృగాల్లాగా ప్రవర్తిస్తూ దండయాత్ర చేయడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అని అన్నారు,

ఒక దళిత ఎమ్మెల్యే అయినందుకు అంత అహంకారంతో దాడి చేశారని అన్నారు.

# సజావుగా మండల సర్వసభ్య సమావేశం

**వివిధ శాఖల అధికారులు అమలవుతున్న పథకాల గురించి వివరణ**

**సర్పంచులకు ఇదే చివరి సర్వసభ్య సమావేశం**

**హైదరాబాద్, మార్చి 17 (వార్తా వేదిక సూర్య)**

మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన ఎంపీడీవో రాణెమ్మ ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు ,మరియు వివిధ శాఖల నుండి ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఎంపిడివో రాణెమ్మ వారి వారి శాఖల నుండి అమలవుతున్న పథకాల గురించి సభ్యులకు వివరించాలని తెలపగా మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో పంట నమోదు చేయుటకు ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన యాప్ ను ప్రవేశపెట్టిందని ఈ యాప్ ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్నవారు ఇన్స్టాల్ చేసుకోవాలని సభ్యులకు సూచించారు. రైతులకు పట్టాదారు పొలం పాస్ పుస్తకానికి ఆధార్ నెంబరు తప్పనిసరిగా లింక్ అయి ఉండాలని అప్పుడు మాత్రమే యాప్ ఓపెన్ అవుతుందని తెలిపారు. మండలంలో 10132 మంది రైతులకు గాను 5.47 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలియజేశారు. అనంతరం మండల పశువైద్యులు డాక్టర్ శృతి మాట్లాడుతూ మండలంలో వైద్య శాఖ తరపున పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, పశువులకు మసూచి టీకాలు ,4872 పశువులకు టీకాలు వేసామని అదేవిధంగా గాలికుంటు టీకాలు వేసామని సభ్యులకు తెలిపారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనేనాయక్ మాట్లాడుతూ మండల ప్రజలు నీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఒక్కరు నీటిని ఆదా చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్ ఏఈ ప్రకాష్ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వివిధ గ్రామాలకు 149 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని వాటికి 19 వర్కులను గుర్తించగా 9 వర్కులు ప్రారంభం కాగా 10 వర్కులు ఇంకా ప్రారంభించాల్సి ఉందని తెలియజేశారు. అనంతరం ఏపీవో రామన్న మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం యొక్క పేరును వికసిత భారత్ విరాఘ్జీ గా మార్పు చేశారని గతంలో ఉన్న వందరోజుల పని దినాలను 125 రోజులకు పెంచారని గతంలో మాదిరిగా ఒకరికి బదులు మరొకరు పనికి వెళ్లే ప్రసక్తి లేదని ఎందుకంటే పని ప్రాంతంలో ఐరిస్ ద్వారా హాజరు తీసుకోవడం జరుగుతుందని సభ్యులకు వివరించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ మండల ప్రజలు విద్యాలయాలలో బాలికల కొరకు ప్రవేశాల ప్రారంభమయ్యాయని చేరదలచిన వారు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని వివరించారు. ఈ సర్వసభ సమావేశంలో మండల స్థాయి అధికారులు, ఎంపీడీవో రాణెమ్మ డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తముడు, వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, మండల విద్యాధికారి కేఎస్ అదం భాష, పశు వైద్యులు శృతి ఏపీవో రామన్న, ఏపీఎం రమేష్, మెడికల్ ఆఫీసర్ మిథున్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనేనాయక్, పంచాయతీరాజ్ ఏఈ ప్రకాష్, వివిధ గ్రామాల నుండి సర్పంచులు ఎంపిటిసి సభ్యులు గ్రామ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు. మొత్తానికి సర్వసభ సమావేశం సజావుగా జరిగింది. ఏప్రిల్ రెండవ తారీకు సర్పంచులకు పదవి కాలం పూర్తి కావడంతో సర్వసభ్య సమావేశం సర్పంచులకు ఇదే చివరిది.



# దివ్యాంగ శక్తి పథకాన్ని అర్హులందరికీ చేర్చాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు**




**తిరుపతి, మార్చి 17 (వార్తా వేదిక సూర్య)**

తిరుపతి జిల్లా కలెక్టరేట్లో మంగళవారం దివ్యాంగ శక్తి పథకం అమలుపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు మరియు జిల్లా రెవెన్యూ అధికారి (డి ఆర్ ఓ) జి.నరసింహులు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివ్యాంగ శక్తి పథకం ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి అర్హుడికి అందేలా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి జాప్యం జరగకూడదని, పెండింగ్లో ఉన్న ఫైళ్లను తక్షణమే క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. సదరం క్యాంపుల ద్వారా దివ్యాంగులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందజేయాలని, వైద్య ఆరోగ్య శాఖ మరియు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని డి ఆర్ ఓ నరసింహులు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకంపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన దివ్యాంగులందరూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత సమస్యలను పరిష్కరించాలని మంత్రి పొన్నం శాసనమండలి చైర్మెన్ సుఖేందర్ రెడ్డి లకు వినతి





**మోత్కూరు, మార్చి 17 (వార్తా వేదిక సూర్య):** చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర రవాణా శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లకు మాజీ ఎమ్మెల్సీ చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వనం శాంతి కుమార్ ముషం నరహరి లు మంగళవారం వారి నివాసంలో కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్న భీమా ఏడాదిన్నర నుంచి రాకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చేనేత సహకార సంఘాలు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని , చేనేత సంఘాల క్యాష్ క్రెడిట్ రుణమాఫీ చేయాలని మంత్రి శాసనమండలి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా వారు ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని చెప్పినట్లు రాష్ట్ర అధ్యక్షుడు శాంతి కుమార్ తెలిపారు.

## షెడ్యూల్ కులాలకు సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు

**మోత్కూరు, మార్చి 17( వార్తావేదిక సూర్య ):** 2025బి2026 సంవత్సరానికి అర్హులైన ఎస్సీ కులాల ఆర్జీదారులకు సబ్సిడీపై విద్యుత్ ,ద్విచక్ర వాహనాలు, విద్యుత్ మూడు చక్రాల వాహనాలు ,సోలార్ యూనివర్సల్ పంపుసెట్,వ్యవసాయ సంబంధిత పరికరాలను సబ్సిడీపై ప్రభుత్వం అందజేస్తుందని మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్జీదారులు దరఖాస్తులు చేసుకొనుటకు ఈనెల 17 నుంచి 24 లోపు లోపల స్థానిక మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి 4వ వార్షికోత్సవం



**మోత్కూరు, మార్చి 17 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండాపురం గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి 4వ, వార్షికోత్సవాన్ని మంగళవారం భక్తులు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ, వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్, అర్చకులు పారునంది సూరిబాబు శర్మ, ఆలయ కమిటీ సభ్యులు నీల వెంకటేశం,బీసు రవి , బాలగాని శ్రీనివాస్, మన్నే వెంకటేష్, గ్రామ ప్రజలు మన్నె అంజయ్య , శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మున్సిపల్ చైర్ పర్సన్



**మోత్కూరు, మార్చి 17 (వార్తా వేదిక సూర్య ) :** ఇటీవల మోత్కూరు మున్సిపల్ ఎన్నికల్లో 6వ, వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య లు తాము ఈ ఎన్నికల్లో గెలిస్తే తమపరిధిలోని ఆరెగూడెం రోడ్డు విస్తరణ చేస్తానని ప్రజలకి ఇచ్చిన హామీని మంగళవారం రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఈ రోడ్డు విస్తరణ కార్యక్రమం చేపట్టడంతో స్థానికులు చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, వార్డు అధికారి శ్రవణ్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిగా మార్చి 40 కోట్ల నిధులు కేటాయించాలి

**- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి డిమాండ్**

**- రెండవ రోజు నిరవధిక దీక్షలకు మద్దతు**






**రామన్నపేట,మార్చి 17 (వార్త వేదిక సూర్య) :** రామన్నపేట ఆస్పత్రిని వెంటనే వంద పడకలు మార్చి 40 కోట్ల నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక దీక్షలకు మద్దతు తెలియజేసి అనంతరం ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడివెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగత్తయ్య, మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమైనది వైద్యం అలాంటి వైద్యాన్ని అందించేందుకు రామన్నపేట ఆసుపత్రి కేంద్రంగా ఉందని చుట్టూ ఏడు మండలాలకు ఆధారంగా ఉండి సేవలందిస్తున్న రామన్నపేట ఆసుపత్రికి వెంటనే వంద పడక హాస్పిటల్ ఏర్పాటు చేసి 40 కోట్ల నిధులను కేటాయించాలి ని వారు కోరారు. ఇప్పుడు నడుస్తున్న శాసనసభ సమావేశాల్లో 40 కోట్లు నిధులు విడుదల చేయాలని వారు కోరారు.

# వంద పడకల ఆసుపత్రి హామీ ఇచ్చేదాకా దీక్ష విరమించేది లేదు

- **సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జిల్లెల పెంటయ్య**
- **నిరవధిక నిరాహార దీక్షలకు పెరుగుతున్న ప్రజాదరణ**




**రామన్నపేట ( వార్త వేదిక సూర్య )మార్చి 18** ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇచ్చేదాకా నిరవధిక దీక్షలు విరమించేది లేదని ప్రాణాలు పోయినా దీక్ష కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలోని చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరిన సందర్భంలో మండలంలోని వివిధ రంగాల సంస్థలు, ప్రజల నుండి ప్రజాదరణ పెరుగుతుందని అన్నారు. దీక్షలు రెండో రోజుకు చేరిన సందర్భంగా వివేకానంద డివైన్ మోడల్ స్కూల్, డాన్ బాస్కో స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు, మండల పాత్రికేయులు,మండల మెడికల్ షాప్స్(కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్) మండల అసోసియేషన్ సభ్యులు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, లాయర్స్ యూనియన్ అసోసియేషన్ నాయకులు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ,పూల బండ్ల షాప్ల మహిళలు స్వచ్ఛందంగా నిరవధిక నిరాహార దీక్షలో శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఒకవైపు నాయకుల ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడం ప్రజాపాలనలో ప్రజల కోసం పోరాటానికి మద్దతు తెలపకపోవడం విచారకరమని అన్నారు. వంద పడకల ఆస్పత్రి కొరకు ప్రజాప్రతినిధులు అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని లేని పక్షంలో రామన్నపేట మండల బందుకు పిలుపునిచ్చి వివిధ రంగాల ప్రజలను, మేధావులను,వివిధ రాజకీయ పార్టీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో దీక్ష సభ్యులు సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, గొరిగె సోములు,వేముల సైదులు, శానగొండ రాము ఉన్నారు. మద్దతు తెలిపిన వారిలో వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ తిరగడం మల్లికార్జున్,స్కూల్ యాజమాన్యం పిట్టల మత్స్యగిరి, మండల మెడికల్ షాప్స్ యజమాన్యం రాపోలు రమేష్,నరసింహ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, లాయర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు మామిడి వెంకటరెడ్డి, పాల్వంచ జగతయ్య,పూల బండ్ల షాప్ మహిళలు శంకరమ్మ, లక్ష్మమ్మ తదితరులు స్వచ్ఛందంగా పాల్గొని దీక్షలకు మద్దతు తెలిపారు .

### క్షీణిస్తున్న నాయకుల ఆరోగ్యం

నిరవధిక దీక్షలో కూర్చున్న నాయకుల ఆరోగ్యం క్షీణిస్తుందని యాత్ర సభ్యులలో ఒకరికి బి.పి లెవెల్స్ ఎచ్చుతగ్గులవుతున్నాయని,ఇద్దరు వ్యక్తులకు షుగర్ లేవల్స్ తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షలలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య మండల నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్,గాదె నరేందర్, పులి భిక్షం,ఎండి రషీద్ ,బొడిగె రజిత, నీల ఐలయ్య,మనుకుంట్ల లెనిన్,పావురాల మత్స్యగిరి గంటపాక శివకుమార్ పుట్టల ఉదయ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గోపరాజుపల్లిలో ఇంటింటికి సిపిఎం



**వలిగొండ,మార్చి 18 (వార్తా వేదిక సూర్య) :** విద్యుత్ కోతల వల్ల రైతుల మోటార్లు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని విద్యుత్ కోతలను అరికట్టి నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి. మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు లు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున గోపరాజుపల్లి గ్రామంలో ఇంటింటి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కోతల వల్ల రైతుల ట్రాన్స్ఫార్మర్లు మరియు మోటార్లు కాలిపోతున్నాయని దీంతో రైతాంగం అంతా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విద్యుత్ కోతలను అరికట్టి నిరంతరాయంగా సరఫరాను అందించాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పెన్షన్లను పెంచడంతోపాటు అర్హులందరికీ పెన్షన్లు అందిస్తామని చెప్పిన మాటలు అమలకు నోచుకోలేదని అన్నారు అనేకమంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు రెండున్నర సంవత్సరాలుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తు న్నారని ప్రభుత్వం నూతన పెన్షన్ల మంజూరులో వైఫల్యం చెందిందని విమర్శించారు వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు పెంచి ఇస్తామని చెప్పిన హామీ నీటి మీద మూటలాగా తయారైందన్నారు వెంటనే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు గోపరాజుపల్లి పాల సెంటర్ నుండి మూసికి వెళ్లి రోడ్డు మంజూరు అయిందని చెప్పిన మాటలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు వెంటనే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని,వేములకొండ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గోపరాజుపల్లి నుండి దుప్పెల్లి వరకు అసంపూర్తిగా ఆగిపోయిన బీటీ రోడ్డు వెంటనే నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్య దర్శి ఏనుగుల నరసింహ, సహాయ కార్యదర్శి సలిగంజి రాజయ్య, నాయకులు గాజుల మల్లయ్య,రుద్రపల్లి లింగయ్య, సలిగంజి నరసింహ,రుద్రపల్లి రామలింగం, సలిగంజి నవీన్, ముత్యాలు పాల్గొన్నారు.

## మోత్కూరు గ్రంథాలయ చైర్మన్ గా కోమటి మత్స్య గిరి



**మోత్కూరు, మార్చి 17 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు శాఖా గ్రంథాలయ చైర్మన్ గా కోమటి మత్స్యగిరిని నియమిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం.డీ అవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ జారీ చేసిన ఉత్తర్వులను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మంగళవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కోమటి మత్స్యగిరికి అందజేశారు. అనంతరం కోమటి మత్స్యగిరికి శుభాకాంక్షలు తెలియజేసి మోత్కూరు శాఖా గ్రంథాలయ అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శాఖా గ్రంథాలయం చైర్మెన్ మత్స్య గిరి మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం. డీ. అవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ తోడ్పాటుతో మోత్కూరు శాఖా గ్రంథాలయాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు. త్వరలో ప్రమాణస్వీకారోత్సవంలో జిల్లా చైర్మన్ తో పాటు పాల్గొని గ్రంథాలయ అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. తన నియమాకానికి సహకరించిన ఎమ్మెల్యే మందుల సామేల్ కు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిస్తీ కి పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



**మోత్కూరు, మార్చి 17 (వార్త వేదిక సూర్య ):** హైదరాబాద్ లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఇంటిపై బిజెపి నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, సోమ నర్సయ్య , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు బ్రాహ్మణుల మీద చేసిన వాఖ్యాలకు వివరణ ఇచ్చినప్పటికీ భాజపా నాయకులు కార్యకర్తలను కేంద్రమంత్రి సంజయ్ ఉసగొల్పి సామేల్ ఇంటిపై దాడులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సామేల్ ఇంటి దాడికి కారణమైన. సంజయ్ ఎమ్మెల్యే సామేల్ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, కౌన్సిలర్ గనగాని శైలజ నర్సింహ్మ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మండల కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీను నేత , బందెల రవి, పాలోజు శేఖరాచారి, కురిమెళ్ళ రాములు, అవిశెట్టి స్వామి, పల్లపు సమ్మయ్య, ఎడ్ల భగవంత్, గొలుసు దుర్గయ్య, బొమ్మగాని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# విబీ జీ రామ్ జీ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలి

**- బొల్లు యాదగిరి**
**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు**



**మోత్కూరు, మార్చి 17 (వార్తా వేదిక సూర్య ):** ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, గ్రామీణ పేదలకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహారించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో వలసలు నివారించి స్థానికంగా పనులు కల్పించాలని వామపక్షాలు అనేక పోరాటాల ఫలితంగా 2005 లో యూపి (ఏ) ప్రభుత్వ హయాంలో వామపక్షాల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం తెచ్చారని అన్నారు. ఈ ఉపాధి పనిని గ్రామీణ పేదలకు ఏడాదికి 100 రోజుల పనికల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందని, కానీ, 2014 లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక క్రమేణా ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ, నిధులన్నీ గణనీయంగా తగ్గించడంతో పాటు ఈ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్న గ్రామీణ కూలీల సంఖ్యను కూడా తగ్గించుకుంటూ వస్తుందని విమర్శించారు. పేదలకు హక్కులను హరించేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఈ కుట్రను ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కూలీలు కొంపల్లి వసంత,తొంట సుజాత, బాల్క బిక్షం, ముకెర్ల జయమ్మ, వెలుగు నర్సింహా, బొడ్డు ఐలయ్య, వెలుగు శేఖర్, వెలుగు కిషోర్, ఇటీకాల ఎల్లమ్మ, ముకెర్ల పద్మ, ముకెర్ల యాదయ్య పాల్గొన్నారు అనంతరం 11 మందితో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఎన్నుకున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కృషి చేయాలి !

**- ఆరోగ్య బీమా పథకాలను విస్తరించాలి**
**- వృత్తి భద్రతకు చర్యలు తీసుకోవాలి**
**- టీయూడబ్ల్యూజే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**



**సంగారెడ్డి, మార్చి 17(వార్తా వేదిక సూర్య) :** వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కృషి చేయాలని, దీనికి సంబంధించిన పథకాలను మరిన్ని అమలు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టియు డబ్ల్యూజె-ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కోరారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో మంగళవారం నాడు వార్త ల్యాప్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాపులు జర్నలిస్టులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వృత్తికి సంబంధించిన అనేక విషయాలు నేర్చుకోవచ్చునని అన్నారు. మారుతున్న కాలానికి తగిన విధంగా సాంకేతిక నైపుణ్యాన్ని కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో జర్నలిజంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి తగిన విధంగా జర్నలిస్టులము కూడా మారుతున్నామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు వర్క్ షాపుల ద్వారా ఎంతో మేలు జరగుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో వారి సంక్షేమం పట్ల కూడా ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఉద్యోగ భద్రత పై దృష్టి సారించాలని కోరారు. అంతేకాకుండా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భీమా విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వార్తలను కవర్ చేస్తున్న సందర్భంలో ప్రమాదా లను లెక్కచేయకుండా జర్నలిస్టులు పరుగెడుతున్నారని చెప్పారు. చివరకు తమ కుటుంబాన్ని, ఎంతో విలువైన జీవితాన్ని కూడా లెక్కచేయకుండా వృత్తినిబద్ధతకు కట్టుబడి ఉంటున్నారని అన్నారు. ఈ క్రమంలోనే అనేకమంది తీవ్ర గా యాల పాలవుతున్నారని, దుర్మరణం చెం దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా సందర్భాలలో జర్నలిస్టుల కుటుంబాలకు తీరని నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. అందువల్ల ప్రమాద బీమా ఉన్నట్లయితే ఆయా కుటుం బాలకు ఎంతో కొంత ఆసరా కలు గుతుందని చెప్పారు. ఈ విషయంలో ప్రెస్ ఇన్ఫార్మేషన్ బ్యూరో తగిన విధంగా స్పందించాలని కోరారు. జర్నలిస్టుల భద్రతకు సంబంధించిన చర్యలను తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

కేంద్ర అధికారులకు రాష్ట్ర అధికారులు నివేదించాల్సి ందిగా యాదగిరి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మరిన్ని వర్క్ షాప్ లను ఏర్పాటు చేసి వృత్తి నైపుణ్యాన్ని గ్రామీణ స్థాయి వరకు విస్తరించాల్సిందిగా కోరారు. దీనికి పి ఐ బి అదనపు డీజీ శృతి పాటిల్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి వెలిగించి వర్క్ షాపును ప్రారంభించారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు,గ్రామీణ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి లాంటి మాస్ లీడర్ పిసిసి ప్రెసిడెంట్ అయితే తెలంగాణలో 100 సీట్లు ఖాయం

**- ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**





**సంగారెడ్డి,మార్చి 17 (వార్త వేదిక సూర్య):** జగ్గారెడ్డి లాంటి మాస్ లీడర్ టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అయితే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ లో 100 సీట్లు గెలవడం పక్కా అని సోమవారం ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశాడు. అసెంబ్లీ లాబీల్లో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ లీడర్, రెండు తెలుగు రాష్ట్ర ల్లో పాపులర్ లీడర్. పి జనార్దన్ రెడ్డి లాగా మాస్ ఫాలోయింగ్ ఉన్న వ్యక్తి జగ్గారెడ్డి అని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చిట్ చాట్ లో పేర్కొన్నారు. జగ్గారెడ్డి పిసిసి అధ్యక్షుడు అయితే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ లో 100 సీట్లు గెలవడం పక్కా అని ఆయన ఉద్ఘాటించారు. అధిష్టానం ఆ దిశగా ఆలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జగ్గారెడ్డి లాంటి వ్యక్తి పిసిసి అధ్యక్షుడు గా ఉండాల్సిన అవసరం ఉందని, రాష్ట్రం లో కింది స్థాయి కార్యకర్త మొదలుకుని పై స్థాయి నాయకుల వరకు అందరిని కలుపుకుని పోయె వ్యక్తి జగ్గారెడ్డి మాత్రమేనని ఆయన అన్నారు. గతం లో సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షులు అయిన సందర్భం లో సైతం పిసిసి అధ్యక్షుడు గా జగ్గారెడ్డి పేరు తెరపైకి వచ్చింది. పిసిసి అధ్యక్ష పదవి తనకు కావాలని సైతం బహిరంగంగానే జగ్గారెడ్డి అధిష్టానాన్ని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేతలంతా ప్రత్యేకంగా పిసిసి అధ్యక్షుడి గా జగ్గారెడ్డి పేరు ప్రతిపాదిస్తున్న నేపథ్యం లో అధిష్టానం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## ఇందిరాపార్క్ ధర్నాకు వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తు అరెస్ట్



**మోత్కూరు, మార్చి 17 (వార్త వేదిక సూర్య );** గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్నట్టువంటి కార్మికులు తమ సమస్యలపై మంగళవారం ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు వెళ్తుంటే గ్రామపంచాయతీ కార్మికులను మోత్కూరు పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం భాస్కర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ముందు చెప్పి మళ్లీ గ్రామపంచాయతీ నిధుల ద్వారానే వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కార్మికులలో ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్నట్టువంటి ఉద్యోగ భద్రత లేక సరైన అవసరాలకు కూడా చేదోడు వాదోడుగా లేనట్టువంటి పరిస్థితుల్లో పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నట్టువంటి కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించి ఈ మల్టీపర్పస్ విధానాన్ని తొలగించి ,ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం చెల్లించాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు సూరారం నాగరాజు, గ్రామపంచాయతీ కార్మికులు సైదులు, బిక్షమయ్య, శివరాజ్, లతీఫ్, మల్లేష్, సుదర్శన్ వెంకన్న ఉన్నారు.

## సామేల్ ఇంటి పై దాడులు చేయడం పిరికిపంద చర్య



**మోత్కూరు, మార్చి 17 ( వార్త వేదిక సూర్య ):** బడుగు బలహీన వర్గాల సమస్యలపై ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఇంటి భాజపా కార్యకర్తలు, నాయకులు దాడులు చేయడం పిరికిపంద చర్య అని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల గాంధీభవన్ లో బ్రాహ్మణులపై ఎమ్మెల్యే సామేల్ చేసిన వ్యాఖ్యలు కొంతమంది మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిసిన వెంటనే వివరణ సామేల్ ఇచ్చినప్పటికీ మతోన్మాదం ముసుగులో సామేల్ ఇంటిపై భాజాపా నాయకులు దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సామేల్ ఇంటి దాడి వెనుక కేంద్రమంత్రి బండి సంజయ్ ఉన్నారని ఆయనను కేంద్ర ప్రభుత్వం వెంటనే భర్తరఫ్ చేయాలని సమీర్ డిమాండ్ చేశారు.

# దళితుల జోలికొస్తే.. ఊరుకోం.. ఉరికిస్తాం

- బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్
- దళిత ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటిపై దాడి దారుణం..
- "ఎంపీ బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ డిమాండ్"






**యాదాద్రి భువనగిరి, మార్చి 17,(వార్త వేదిక సూర్య) :** ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తికి చెందిన దళిత ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటిపై జరిగిన అవమానకర ఘటన పై రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు సమాధానం చెప్పాలని బర్రె జహంగీర్ దళిత సంఘాల సీనియర్ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మనువాద మతోన్మాద దిష్టిబొమ్మను దహనం చేసి నిరాశన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు మందుల సామేల్ దళిత వర్గానికి చెందిన ప్రజాప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలోనే 52 వేల మెజార్టీతో గెలిచిన, ఆయన ఇంటిపై జరిగిన అవమానకర ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బీజేపీ నాయకులు మతతత్వా, మనువాద, వర్గ విభేదాలను రెచ్చగొట్టి దళిత నాయకత్వాన్ని బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత, ఆదివాసులను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మాట్లాడితే, భారత రాజ్యాంగాన్ని గౌరవించి అన్ని వర్గాలను సమాన సముచిత స్థాయిలో గౌరవించే గౌరవప్రదమైన భారత హోంశాఖ సహాయ మాత్యులు గా ఉన్న బండి సంజయ్ గారు మందుల శామ్యూల్ గాంధీభవన్ లో జరిగిన సంఘటనపై బ్రాహ్మణులు కొందరు వక్రీకరించిన మాటలు తప్పుగా భావిస్తే క్షమాపణ మీడియా ద్వారా తెలియజేసిన బండి సంజయ్ దళిత మంత్రులు, శాసనసభ్యుల పట్ల అగౌర పదజాలంతో కించపరిచే మాటలతో మాట్లాడిన కేంద్ర మంత్రి దళిత ఎమ్మెల్యే ఇంటిపై కోడిగుడ్లు,టమాటాలతో దాడి చేయించడం సిగ్గుచేటు విషయమని అత్యంత నీచమైన చర్య అని విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కు సంబంధించిన వ్యక్తులే ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బాధ్యత వహించాలని, దాడికి పాల్పడిన వారిని పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో బీజేపీ నాయకులు చేసే ఇలాంటి దాడులు తెలంగాణలో సహించబోమని హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బీజేపీ రాష్ట్ర నాయకులు స్పష్టత ఇవ్వాలని కోరారు. దళిత నాయకుల ఇంటి పై అనవసర దాడులు చేయడం తగదని హెచ్చరించారు.పొత్నక్ ప్రమోద్ కుమార్ పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పాల్గొని తీవ్రంగా ఖండించారు,బండారు రవివర్ధన్ ,పిట్టల బాలరాజు,ఇటుకల దేవేందర్ ,దుబ్బ రామకృష్ణ ,నాగారం శంకర్ , పిట్టల బాలరాజు, బండారు శివ శంకర్, నిలుగొండ శివశంకర్ ,సుక్క స్వామి, బర్రె కరుణాకర్, డాకురి ప్రకాష్, గ్యాస్ చిన్న , మోతె మనోహర్, గోపె బాబు, బుశపక శివతేజ,దేవరకొండ మహేష్ ,బుచ్చాల స్వామి ,దర్గాయి దేవేందర్,చిలువేరు రమేష్,నల్ల కృష్ణ,ఇటుకల మహేందర్,భూషపాక మల్లేష్,భూషపాక మనీష్ ,భూషపాక నాగేందర్ ,కొండాపురం గణేష్,ఉప్పల శాంతి, తదితరులు పాల్గొన్నారు....

## రంజాన్ ప్రార్ధనలకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు

- టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- ఈద్గా వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించిన నిర్మలా జగ్గారెడ్డి
- రూ. 3 కోట్ల తో ఈద్గా అభివృద్ధి కోసం ప్రతిపాదనలు
- రంజాన్ సందర్భంగా ఈద్గా వద్ద ప్రార్థనలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించిన నిర్మలా జగ్గారెడ్డి





**సంగారెడ్డి వార్త వేదిక సూర్య మార్చి 17:** సంగారెడ్డి పట్టణం లోని హాస్టల్ గడ్డ వద్ద గల ఈద్గా మైదానాన్ని సోమవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పరిశీలించారు. రంజాన్ పండుగ రోజున ఈద్గా వద్ద వేలాదిమంది ముస్లిం సోదరులు నమాజ్ లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఈద్గా వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని , ఈద్గా వద్దకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగ రోజు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని , అవసరమైతే ట్రాఫిక్ ను నియంత్రించాలని సంగారెడ్డి రూరల్ సిఐ ని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధి కోసం రూ. 3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని, జగ్గారెడ్డి గారు త్వరలోనే నిధులు మంజూరు చేస్తారని వివరించారు. ఈద్గా వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ హాఫీజ్, కౌన్సిలర్ నవాజ్, ఫాయిజ్ , ఈద్గా కమిటీ సభ్యులు అతీకుద్దిన్, బాబర్, షఫీ లతో పాటు మైనార్టీ నాయకులు అన్వర్, బబ్బు తదితరులు పాల్గొన్నారు..

## తల్లి కిడ్నీ దానం కొడుకుకు కొత్త జీవితం

**- యశోద హాస్పిటల్ డాక్టర్ మురళి నాథ్**




**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య మార్చి 17:** తల్లి ప్రేమకు మరో ఉదాహరణగా నిలిచే ఘటన సంగారెడ్డిలో చోటుచేసుకుంది. తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా ఓ తల్లి తన కుమారుడికి కిడ్నీ దానం చేసి కొత్త జీవితం ప్రసాదించిం ది.సంగారెడ్డికి చెందిన సందీప్ గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధి తో తీవ్రంగా బాధపడుతున్నాడు. పలుమార్లు డయాలసిస్ చేయించుకున్నప్పటికీ ఆరోగ్యం మెరుగుపడలేదు. ఈ క్రమంలో చికిత్స కోసం కుటుంబం ఆర్థికంగా కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది.తన కుమారుడి ప్రాణాలను కాపాడేందుకు తల్లి ముందుకు వచ్చి స్వచ్ఛందంగా తన కిడ్నీని దానం చేసింది. అనంతరం హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో వైద్యులు డాక్టర్ మురళీ నాథ్ నేతృత్వంలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.శస్త్రచికిత్స అనంతరం తల్లి, కుమారుడు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆసుపత్రి వైద్యులు, కిడ్నీ దానం చేసిన తల్లి వివరాలను వెల్లడించారు.తల్లి ప్రేమకు ఇది నిదర్శనమని, అవయవ దానం పట్ల ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించారు.

## పీఎం విశ్వకర్మ యోజన పథకం కులవృత్తి పేదలకు ఎంతో ఉపయోగకరం



**. మోత్కూరు, మార్చి 17( వార్తా వేదిక సూర్య ):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ పథకం చేతి వృత్తుల నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పనకబండ సర్పంచ్ లోతుకుంట రేణుక, ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం లు అన్నారు. మండలంలోని నాయి బ్రాహ్మణ వృత్తికి చెందిన నల్లపోగుల సురేష్ విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టిన కులవృత్తి శిక్షణ పొందడంతో ఆ పనిముట్ల సామాన్ల కిట్లను మంగళవారం ఆయన సతీమణి రాజేశ్వరికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతి వృత్తి దారులు విశ్వకర్మ యోజన పథకం కింద ఏడు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న కులవృత్తి పేదలకు కేంద్ర ప్రభుత్వం 4000 రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. చేతివృత్తులు అంతరించిపోతున్న తరుణంలో మళ్ళీ తిరిగి కేంద్ర ప్రభుత్వం జీవం పోస్తుందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని చేతివృత్తుల దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లోతుకుంట అనిల్ ,నల్లబోగుల వెంకన్న ,సతీష్ పాల్గొన్నారు.

## మిస్ ఇన్ఫినిటీ ఆఫ్ ఇండియా 2026 కిరీటాన్ని గెలుచుకున్న దీప్తి శ్రీరంగం




**హైదరాబాద్,మార్చి 17( వార్తా వేదిక సూర్య ):** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీప్తి శ్రీరంగం మిస్ ఇన్ఫినిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన పోటీలో ప్రతిష్టాత్మకమైన మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచుకుంది. 7 సంవత్సరాల కఠిన శ్రమ, పట్టుదల తర్వాత ఆమె ఈ విజయాన్ని సాధించడం విశేషం. దేశవ్యాప్తంగా 500కి పైగా పోటీదారులు పాల్గొన్న ఈ పోటీలో దీప్తి విజేతగా నిలవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకుడు కోటి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. పోటీకి జ్యూరీ సభ్యులుగా ప్రముఖ హీరోయిన్లు మౌనిక కలాపాల, నక్ష శరన్, డా. అక్షయ, ప్రణావ్ జవహర్ పాల్గొని అభ్యర్థుల ప్రతిభను విశ్లేషించారు. దీప్తి విజయంతో ఆమె పట్టుదల, కృషి, లక్ష్యసాధనకు ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది. షో ఆర్గనైజర్స్ మాట్లాడుతూ మహిళా సాధికారత, ఆత్మవిశ్వాసం మరియు భారతదేశ ఐక్యతకు ప్రతీకగా ఈ ఫ్యాషన్ షో నిర్వహించాము, ప్రతి ఫైనలిస్ట్ తమ రాష్ట్రపు సంస్కృతి, సంప్రదాయం, ప్రత్యేకతను ప్రతిబింబిస్తూ పోటీలో పాల్గొనటం చాలా గొప్పగా అనిపించిందన్నారు. త్వరలో కిడ్స్ కి టీనేజర్స్ కి మరిన్ని సెగ్మెంట్స్ లో కూడా ఫ్యాషన్ షోలు నిర్వహిస్తామని కూడా తెలిపారు. అతిథిగా హాజరైన కోటి మాట్లాడుతూ మహిళా అంటేనే అందం అలాంటి మహిళలు వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొని వాళ్ళ సంస్కృతికి తగినట్టు వేషధారణలో ఫ్యాషన్ షో లో పాల్గొనడం చాలా గొప్పగా అందంగా అనిపించింది, మిస్ ఇన్ఫినిటీ ఆఫ్ ఇండియా వారు ఇలాంటివి ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ వాళ్లలోని కొత్తదనం, చెక్కదనం ప్రపంచానికి తెలియజేస్తూ మరిన్ని కాంపిటీషన్స్, టైటిల్స్ విజేతలుగా ముందుకు వెళ్లడానికి ఇలాంటి షోలతో ముందుకు రావాలని ఆకాంక్షించారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన




**మోత్కూరు, మార్చి 17 (వార్త వేదిక సూర్య ) :** ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతు నేస్తం కార్యక్రమాన్ని మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కమీషనరేట్ నుండి వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏఈఓలు సింహప్రసాద్, గోపీనాథ్, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సింహ ప్రసాద్ గోపీనాథ్ లు మాట్లాడుతూ వ్యవసాయం ప్రాముఖ్యత దానివల్ల కలిగే లాభాలు, రసాయన ఎరువులు, యూరియా వినియోగాన్ని తగ్గించడం కీటక నాశక మందుల వినియోగాన్ని తగ్గించి భూమి ఆరోగ్యం కాపాడుకోవడంవంటి అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు రసాయన ఎరువులు వాడకుండా పకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని కోరారు. అనంతరం ఏడు వస్తువులతో కూడిన మినీ కిట్లను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సి ఆర్ పి పి లు కొంగరి స్వాతి, ముక్కాముల స్వాతి , రైతులు పాల్గొన్నారు




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**